

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 22 | జనవరి | 2026 | పేజీలు : 22




# మండమెలిగే పండుగ

- అద్వితీయ ఘట్టానికి అంకురార్పణ
- మండమెలిగే... మేడారం వెలిగే..
- అడియారాల శుభ్రం చేసి. ధూపం వేసి.. నీళ్లు ఆరబోసి
- మేడారంలో ఘనంగా మండమెలిగే పండుగ వేడుకలు
- ఆయా గ్రామాలలో మామిడి తోరణాలతో అలంకరణ
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు




ములుగు సూర్య ప్రతినిధి, తాడ్వాయి జనవరి 21 (మేజర్ న్యూస్): ఆసియా ఖండంలోని అతి గొప్ప జాతరగా పేరు ప్రఖ్యాతలు దక్కించుకున్న మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర అద్వితీయ ఘట్టానికి

మిగతా 2లో..

## అంగరంగ వైభవంగా గట్టమ్మ తల్లి

# ఎదురు పిల్ల పండగ

### ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం పూజలు



ములుగు, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసి నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలో గట్టమ్మ తల్లికి ఎదురు పిల్ల పండగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివాసి నాయకపోడు సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు, గట్టమ్మ తల్లి ప్రధాన పూజారి కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఉదయం కుటుంబ సమేతంగా స్నానం ఆచరించిన అనంతరం పూజారులు గట్టమ్మ ఆలయ ఆవరణను పూలతో అలంకరించి, ఉదయం 4 గంటల సమయంలో గట్టమ్మ దేవాలయం వెనుక భాగంలోని అడవుల్లో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గట్టమ్మ తల్లి తిరిగిన మూడు గుహల (స్వరంగలు) ఆనవాళ్ల వద్ద పట్టు వస్త్రాలు ధరించి ఐదు మట్టి కుండల నీటితో మిగతా 2లో..



6 లో

## రోడ్డు ప్రమాదాలల్లో ఎంతో మంది

# యువతను కోల్పోతున్నాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

# 8.30 కోట్ల అక్రమ ఆస్తులు గుర్తింపు

అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసాల్లో ఏసీబీ సోదాలు ఏకకాలంలో తనిఖీలు

2 లో



# మేడారానికి పోటెత్తిన భక్తులు

ఐదుగురు భక్తులకు గాయాలు



8 లో

# మండమెలిగే పండుగ









మొదటి పేజీ తరువాయి..

బుధవారం అంకురార్పణ జరిగింది. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతిక్షణం ఆదివాసీలు తమదైన శైలిలో పూజలు నిర్వహిస్తూ అడియారాల శుభ్రం చేసి సమ్మక్క సారమ్మ తల్లులకు సంబంధించిన (దైవిక వస్తువులు) ధూపం దీపానికి నీళ్ల ఆరబోస్తూ చేసిన పూజలు అద్వితీయం.. అపురూపం.. అమోఘం. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. భక్తుల కోసం ప్రభుత్వం సకల సౌకర్యాలను కల్పిస్తుంది. మేడారంలో ఆదివాసి ఆరాధ్య దైవాలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు, వెలసిన గ్రామాలలో బుధవారం మండ మెలిగే ఘట్టానికి పూజారులు పూజలు చేసి మహా జాతర ఆరంభానికి శ్రీకారం చుట్టారు. మేడారం మహా జాతరకు వారం రోజులు ముందుగా ఆయా దేవతల వంశీయులు, పూజారులు గిరిజన సంస్కృతి, ఆచార, సంప్రదాయాల వ్యవహారాలతో మండమేలిగే పండుగను నిర్వహించడం ఆనవాయితీ. దశాబ్దాల క్రితం పూర్తి దట్టమైన కారడివి ఉండడంతో మట్టితో చేసిన సమ్మక్క దేవాలయానికి (గుడికి) నూతనంగా గడ్డితో కప్పు వేయడం మండే మెలిగే పండుగగా ప్రసిద్ధిగాంచింది. ఈ పండుగతో మేడారం జాతర ప్రారంభం అయినట్లు పూజారులు వెల్లడించారు. సమ్మక్క వెలిసిన మేడారంలో సారలమ్మ కొలువైన కన్నెపల్లిలో, పడిగిద్ద రాజు, గోవిందరాజులు వెలసిన మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పోనుగొండ్ల కామారం, ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి తదితర గ్రామాలలో ఆయా దేవతల పూజారులు బుధవారం ఉదయమే ఆలయాలను శుభ్రపరచి దేవతలవస్తు సామాగ్రి గంటలు, మువ్వలు, ప్రతిమలు, దీపాలు తదితర పూజా సామాగ్రి వస్తువులను ఉపవాసం ఉండి పంచామృతాలతో శుభ్రపరిచారు. ఆయా గ్రామాల ఆడబిడ్డలు, ముత్తైదలు, ముగ్గులతో శోభాయ మానంగా అమ్మవార్ల గద్దెలను దేవాలయాలను అలంకరించారు. అనంతరం డోలు వాయిద్యాలు. డప్పు చప్పులతో గ్రామదేవతలకు, బోడ్రాయిల వద్ద పసుపు, కుంకుమలతో కొబ్బరికాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల చివరన బూరుగు స్తంభాలు నాటి



నిమ్మకాయలు, మిరపకాయలు, అనపకాయలతో మామిడి తోరణాలు కట్టారు. రాత్రివేళ మేడారంలో అమ్మ వార్ల గద్దెల వద్ద రహస్య పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి గురువారం వేకువ జాము వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జాగాహారణ చేశారు.ఈ సమయంలో దర్శనాలు నిలిపివేశారు. గురువారం నుంచి మహా జాతర ప్రారంభమైనట్లు శుభ సంకేతాలు వెలువడ్డాయి. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో సమ్మక్క పండుగలు ఘనంగా నిర్వహిస్తారు.28 నుంచి 31 వరకు మేడారం జాతర కుంభమేళాగా జరగనున్నది.బుధవారం ఆయా గ్రామాల్లో జరిగిన మండమేలిగే పూజా కార్యక్రమం లో పూజారులు సిద్ధబోయిన వంశస్థులు, కొక్కెర ,మల్లెల, దోబె, చందా వంశీలతోపాటు దబ్బ గట్ల, పెనక పూజారులు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో మండ మెలిగే పండుగను ఘనంగా నిర్వహించారు. మేడారంలో జరిగిన కార్యక్రమంలో పూజారులు పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,సిద్ధబోయిన మునేందర్, కొక్కెర కృష్ణయ్య, దోబె నాగేశ్వరరావు, మల్లెల పూర్ణ, సిద్ధబోయిన మహేష్, నితిన్, వసంతరావు, స్వామి, సురేందర్, పీరీల వెంకన్న, అరుణ్ కుమార్,కుర్సం రవి, కొక్కెర రమేష్ ,రానా రమేష్, లతోపాటు కుల పెద్దలు గ్రామస్తులు యువతీ యువకులు, మహిళలు గ్రామ ఆడబిడ్డలు తదితరులు పాల్గొన్నారు. పోలీసులు మండ మెలిగే కార్యక్రమానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఈ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించారు.





## 8.30 కోట్ల అక్రమ ఆస్తులు గుర్తింపు

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసాల్లో ఏసీబీ సోదాలు ఏకకాలంలో తనిఖీలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 21, మేజర్ న్యూస్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసాలపై అవి నీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం ఏక కాలం లో తనిఖీ లు చేశారు. సుమారు 8.30 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను గుర్తించారు. వెంకట్ రెడ్డి హనుమకొండ అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో ఒక స్కూల్ లైసెన్స్ రెన్యూవల్ కోసం 60 వేలు లంచం డిమాండ్ చేస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అధికారులు తెలిపిన ప్రకారం వారి నివాసంలో 30 లక్షలనగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరగిన దాడుల్లో సుమారు 8,30 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు గుర్తించినట్లు ఏసిబి అధికారులు పేర్కొన్నారు.

## భూమి రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత అభినందనీయం

### కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మేన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి చైర్మేన్,వైస్ చైర్మేన్ లకు ల్యాండ్ సంబంధ రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత

హనుమకొండ, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: ఆత్మకూరు కు చెందిన స్థానిక రైతులు వారి భూమి కి చెందిన రిజిస్ట్రేషన్ పత్రాలను కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి అందజేయడం అభినందనీయం అని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మేన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భం గా ఇందుకు సంబంధించిన ల్యాండ్ పత్రాలను చైర్మన్, వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లకు స్థానిక ఆత్మకూరు కు చెందిన రైతులు బుధవారం కుడా





కార్యాలయం లో అందజేశారు. అనంతరం చైర్మేన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూర్ గ్రామంలోని 30 ఎకరాల ప్రైవేట్ భూమిని ల్యాండ్ పుల్లింగ్ లో భాగం గా కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి అందుకు సంబంధించిన ధృవ పత్రాలు అందజేసిన నేపథ్యం లో చైర్మేన్ వైస్ చైర్మన్ లు సంయుక్తం గా రైతులను అభినందించి మాట్లాడుతూ కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ, రైతుల భాగస్వామ్యం తో లే ఔట్ లు చేయడానికి ఒప్పందం కుదిరిన నేపథ్యం లో మొత్తం 130 ఎకరాల భూమి అందజేయాల్సి ఉండగా మొదటి దశ లో ప్రస్తుతం 30 ఎకరాల భూమిని అందజేశారని తెలిపారు. మిగతా ల్యాండ్ ను దశల వారీగా రైతులు అందజేయనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో సి పి ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

### అధికారులు సమన్వయము తో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 26 న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అందుకు సంబందించిన ఏర్పాట్లు ఘనం గా చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు గణ తంత్ర దినోత్సవ ఏర్పాట్ల నిర్వహణ మీద అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి రిజ్వాన్ బాషా షేక్ బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేసారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని, వేడుకలు జరిగే ధర్మకంచ లోని మినిస్టేడియం లో ఆర్ అండ్ బి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబందించిన వివరాలను ప్రసంగం రూపంలో రూపొందించాలన్నారు. దేశభక్తి పాటల మీద ఆకట్టుకునే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే అతిధులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సిటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు,స్నాక్స్ అందించాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.జిల్లాలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు. అనంతరంఈ నెల 28 వ తేదీ నుండి 31 వరకు ములుగు జిల్లా లో జరిగే మేడారం జాతర కి సంబందించిన పోస్టర్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్, డీసీపీ, ఆవిష్కరించారుఆ తరవాత రోడ్ భద్రత, డ్రగ్స్ నిరోధకం మీద సమీక్ష సమావేశం జరగిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ, మండల,



జిల్లా స్థాయి నుండి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పైన అధికారులతో, ప్రజాప్రతినిధులతో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు, యువత కి అవగాహన కల్పించాలన్నారు. నిరంతరం తనిఖీ లు చేస్తు మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు మాదకద్రవ్యాల నిరోధకం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం సంబంధిత అధికారులకు తెలియజేస్తే రివార్డు అందిస్తామన్నారు రోడ్ భద్రత నియమాలు, ప్రమాదలను అరికట్టడం అంశం మీద కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే నియమాలను, జాగ్రత్తలను అందరూ పాటించాలాన్నారు ఇందులో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, వేగ పరిమితి పాటించడం, మద్యం సేవించి నడపకపోవడం, ఫోన్ వాడకుండా ఉండటం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం వంటి వాటిని డ్రైవర్లు, ప్రయాణీకులు, పాదచారులందరి బాధ్యత అని, దీని ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. 1033 ఎమర్జెన్సీ, ప్రమాద హెచ్చరిక బోర్డు లు పెట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ చేయాలనీ, ఎన్ హెచ్ మీద లైటింగ్ ఇంకా ఇంప్రూవ్ అవ్వాలన్నారు. సమావేశం లో ఆర్డీవో గోపి రాం, జడ్పీ సీఈఓ మాధురి షా, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు






## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధతతో ఉండాలి

### రాష్ట్ర ఎన్నికలక మిషనర్ రాణి కుముదిని

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య ,మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని స్థాయిల్లో పూర్తి సన్నద్ధతతో ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారుల ను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్లు స్వీకరించే కేంద్రాల్లో గోడ గడియారం ఏర్పాటు చేయడంతో పాటు, నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు .పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు





కల్పించాలని, ఆర్ఓలు, ఏఆర్ఓల నియామకాలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది నియామకంలో 20 శాతం అదనపు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు.నూరు శాతం బ్యాలెట్ బాక్సు సిద్ధంగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలను ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ౙ మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీ లోని 30 వార్డులు, స్టేషన్ ఘనపూర్ కి సంబందించి 18 వార్డులకు ఎన్నికల కోసం అన్ని ప్రక్రియ లు పూర్తి అయ్యాయని, అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు వీసీ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు




## శివరాత్రి, రంజాన్ పర్వదినాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రథమ ప్రాధాన్యత

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




హనుమకొండ, జనవరి 21 ,మేజర్ న్యూస్ సూర్య: శివరాత్రి, రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేం దర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, శివరాత్రి హిందూ భక్తులకు అత్యంత పవిత్రమైన పర్వదినమని, నగరంలోని ప్రధాన శైవ క్షేత్రాలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఒక్క భక్తుడికైనా అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్యూ లైన్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భక్తులు క్రమబద్ధంగా దర్శనం చేసుకునేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తొక్కిసలాట వంటి ఘటనలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక అమలు చేయాలని సూచించారు.వెయ్యి స్తంభాల దేవాలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయానికి సమీపంలోని ఖాళీ స్థలాన్ని వినియోగించి క్యూ లైన్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. క్యూ లైన్లో నిలిచే భక్తులకు తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని, అవసరమైన చోట్ల వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.సిద్ధేశ్వర దేవాలయం సహా నగరంలోని అన్ని శైవ ఆలయాల పరిసరాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సహాయం వంటి అంశాలను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.అలాగే రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనందున, ఉపవాసాలు మరియు ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మసీదులు, ఈద్గా ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీరు అందుబాటు లో ఉండాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇంజనీరింగ్ శాఖలు సమిష్టిగా పనిచేసి రెండు పర్వదినాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్,అడిషనల్ కలెక్టర్,ఆర్డీఓ,ఆయా మతాల మత పెద్దలు,సంబధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

### మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 21 (మేజర్ న్యూస్): పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి




కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ములుగు కొత్త మున్సిపాల్టీలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మునిసిపాలిటీ పరిధిలో అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ

# పథకాల సమగ్ర నివేదిక అందించాలి



### భారత గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య (ప్రతినిధి జనవరి 21మేజర్ న్యూస్): ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, అందుతున్న వివరాలపై జిల్లా సమగ్ర నివేదికను ప్రసంగం రూపంలో అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో కలిసి భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.గణతంత్ర వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర సమరయోధులు,అతిధులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు ,విద్యార్థిని,విద్యార్థులు,అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు స్నాక్స్ అందించాలని అన్నారు.అంతేకాకుండా వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం,రోడ్లు భవనాల శాఖ అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు.వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు



కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు.జిల్లాలోని అన్ని మున్సిపల్ పరిధిలలో, గ్రామపంచాయతీ, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డి.ఎస్.పి తిరుపతిరావు,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలు

# ఘనంగా నిర్వహించాలి

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 21 మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ఈ సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు మైదానం పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహూతులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే విధంగా సింగరేణి, విద్యా, డిఆర్డీఓ, గృహ నిర్మాణ, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, వైద్య శాఖల అధికారులు స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి బింబించే ప్రసంగ పాఠాన్ని సిద్ధం చేయాలని డిపిఆర్ఓను కలెక్టర్ ఆదేశం చారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్వో వై.వి. గణేష్ కు ఐఏఎస్ హోదా



హనుమకొండ, జనవరి 21 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి( డిఆర్వో )గా విధులు నిర్వర్తిస్తున్న వై.వి. గణేష్ కు ఐఏఎస్ హోదా లభించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ బుధవారం పలువురు తెలంగాణ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ గెజిట్ వెలువరించింది. ఐఏఎస్ పదోన్నతి పొందిన వై వి గణేష్ ను పలువురు అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

మహబూబాబాద్ సూర్య (ప్రతినిధి, జనవరి 21మేజర్ న్యూస్): త్వరలో వెలువడే పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.బుధవారంమున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సంఘం కమీషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని,షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ,పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల






వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని,ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కెమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని సూచించారు.అంతేకాకుండా ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు.ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం,మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి,డి.పి.ఓ హరిప్రసాద్, డీఈవో రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు, కేసముద్రం, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ లక్ష్యం

**త్వరలోనే నర్సరీ నుండి 4వ తరగతి వరకు కార్పొరేట్ స్థాయి తరహాలో పాఠశాల ఏర్పాటు**

**సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులే పనిచేశాయి !**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**కొనయమాకుల రైతు వేదికలో కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

గీసుగొండ జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండలంలోని కొనయమాకుల రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యా లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ పంపిణీ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గీసుగొండ మండలంతో పాటు 15,16వ డివిజన్ లకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు.అందులో





భాగంగానే ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే సదుద్దేశ్యంతో పెళ్లి కానుకగా లక్ష రూపాయలను అందజేసి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు.46 మంది లబ్ధిదారులకు రూ.46 లక్షల 5వేల 336 విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను,35 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల 20 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని,అలాగే మహిళలకు వడ్డీలేని రుణాలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు జీవనోపాదుల ద్వారా రుణాలు అందజేస్తుందని తెలిపారు.రైతు భరోసా,రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో గుర్తింపు పొందిందని అన్నారు.మండలంలో త్వరలోనే నర్సరీ నుండి 4వ తరగతి వరకు కార్పొరేట్ పాఠశాల తరహాలో నూతన పాఠశాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.విద్యార్థులకు బస్సు సౌకర్యం,టిఫిన్,బోజన వసతి కల్పిస్తామని అన్నారు.కాగా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులే ఎక్కువ పని చేశాయని,డబ్బులు ఇచ్చినవారికే ప్రజలు ఓటు వేశారని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గీసుకొండ తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్,ఎంపీడీవో కృష్ణవేణి,పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,స్థానిక సర్పంచ్ వజ్ర రాజు,కార్యదర్శి హేమలత,మండల నాయకులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గట్టమ్మ తల్లి ఎదురు పిల్ల పండగ



మొదటి పేజీ తరువాయి..

కుంకుమ, భరణీలు, నిమ్మకాయ, గుడ్డు, అగరబత్తులతో సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం పూర్వపు గట్టమ్మ తల్లి వెలసిన దేవర గుడి వద్ద పూజలు చేసి, ప్రస్తుతం ఉన్న గట్టమ్మ ఆలయానికి చేరుకుని తల్లివారికి బండారి (పసుపు) సమర్పించడంతో ఎదురు పిల్ల పండగ ప్రారంభమైంది.

### డోలు వాయిద్యాలతో భారీ ర్యాలీ..

ఉదయం 10 గంటల సమయంలో ఇంటికొక బోనంతో ములుగు జిల్లా కేంద్రంలోని ఆదివాసి నాయకపోడు కమిటీ హాల్, డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి డప్పు వాయిద్యాలు, సన్నాయి మేళాలతో భారీ ర్యాలీగా పూజారులు గట్టమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లారు. లక్ష్మీదేవి, కృష్ణస్వామి, పోతురాజు, పంచపాండవులు, ఎర్రగొండ రాక్షసి, తెల్లగొండ రాక్షసి, నాయకపోడుల మాస్కులతో ఆదివాసుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ములుగు, రొయ్యూరు, సింగారం, బూర్గుపేట, చల్వాయి, పత్తపల్లి, వెంకటాపూర్, సీతారాంపురం, ఏటూరునాగారం, కమలాపూర్, వీరాపూర్, ముప్పనపల్లి, కడేకల్ తదితర గ్రామాల నుంచి ఆదివాసీ నాయకపోడ్లు 14 లక్ష్మీదేవరలను ప్రత్యేకంగా అలంకరించి డోలు మోగిస్తూ గట్టమ్మ చెంతకు తరలివచ్చారు.

### యాట మొక్కులు, బోనాలతో నైవేద్యం..

నాయకపోడు మహిళలు ములుగు నుంచి గట్టమ్మ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర కాలినడకన 70బోనాలతో తరలివెళ్లి తల్లికి నైవేద్యం సమర్పించారు. ప్రధాన పూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో పూజా సామగ్రిని వెదురు బుట్టలో తీసుకువెళ్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, సారె, గాజులు సమర్పించి ఒడిబియ్యం పోశారు. ఎదురుపిల్ల పండగ సందర్భంగా యాటపోతుల మొక్కులు చెల్లించారు. గట్టమ్మ గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు చేసిన అనంతరం బోనం సమర్పించి, సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద కూడా దీప దూప నైవేద్యాలు అర్పించడంతో వేడుకలు ముగిశాయి. ఈ సంప్రదాయం తమ తాతల తరం నుంచి కొనసాగుతోందని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగెల సమ్మయ్య, ఆకుల రాజు, ఆకుల రఘు, కొత్త రవి, చిర్ర ముతేష్, చిర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# యువతి,యువకులు ఓటు నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య (ప్రతినిధి జనవరి 21మేజర్ న్యూస్):18 సంవత్సరాలు నిండినటువంటి యువతి,యువకులు ఓటు నమోదు చేసుకొవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ క్రిష్ణవేణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తహసీల్దారులు సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 25 నుండి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం,1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పడిన రోజును స్మరించుకుంటూ, ప్రజాస్వామ్య మూలాలను బలోపేతం చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 'ఓటు' అనేది కేవలం ఒక గుర్తు మాత్రమే కాదని అది సామాన్యుడి చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన సాధనంయువ ఓటర్లకు సూచించారు.ఈ ఏడాది మన నినాదం ఓటు వేయడం కంటే మరేదీ లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తానని,ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతపై నా ప్రత్యేక దృష్టి ఉందని,మీరు ఓటరుగా నమోదు చేసుకోవడం అంటే దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడం. ప్రతి ఒక్క యువతీ యువకులు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని, మొదటిసారి ఓటు వేసే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనాలనే విధంగా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండామన జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి మా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని,ఆన్లైన్ ద్వారా ఓటరు నమోదు, సులభతరం చేయడం జరుగుతుందని,ఎటువంటి ప్రలోభాలకు, ఆశలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా చూడటం మా బాధ్యత అని,ఓటరు ప్రతిజ్ఞ,ఓటు వేయడం అంటే కేవలం ఒక బటన్ నొక్కడం కాదు, మన భవిష్యత్తును మనమే రాసుకోవడమని,అర్హులైన



ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై, రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును బాధ్యతగా వినియోగించుకునే విధంగా జిల్లాలో నూతన ఓటరు నమోదు కార్డులు మంజూరు, ఓటరు సవరణలు ప్రతిజ్ఞ తదితర అంశాలు, పాఠశాలల్లో రంగోలి , వ్యాసరచన, తదితర కార్యక్రమాలు, నిర్వహించాలని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకొనుటకు స్విఫ్ యాక్టివిటీస్ ద్వారా విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,23,25 తేదీలలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని సూచించారు, ఓటరు జాబితా నిర్వహణలకు సంబంధించి మ్యాపింగ్ తదితర అంశాలను పకడ్బందీగా ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, వెల్ఫేర్ అధికారిని సబిత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాజేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలల్లో ఎంతో మంది యువతను కోల్పోతున్నాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: నిర్లక్ష్యంగా కారణం గా జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎంతో భవిష్యత్తు ఉన్న యువతను కోల్పోతున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో భీమారంలోని స్కిల్ స్టోక్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వర్ధన్నపేట శాసనసభ్యుడు కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్న కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో జరిగే హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య అధికమని అన్నారు. గత ఏడాది తెలంగాణలో 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, వాహనదారుడు నిర్లక్ష్యంగా వాహనం నడపడం ద్వారా తనతో పాటు ఇతరులు కూడా మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమని, ఈ ప్రమాదాల తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు క్రమశిక్షణతో వాహనం నడపాలని, ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ ను అనుసరిస్తూ వాహనం నడపడం ద్వారా, తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకుంటారని తెలిపారు, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే వాహనం ఎవరు నడిపిన, చివరికి పోలీసులైన చర్యలు తప్పవని, ప్రతి వాహ దారుడు





తన కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని నిర్లక్ష్యంగా వాహనం నడపొద్దని, అదేవిధంగా మీడియా ప్రతినిధులు సైతం తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సి ఉంటుందని, జీవితం చాలా విలువైందని, పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె. ఆర్ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే రహదారి ప్రమాదాల నివారణకై ఆరైవ్, ఆలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తమ తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనకు పాటించాల్సిందిగా పిల్లలు తల్లిదండ్రులకు కోరాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాలపై కూడా కఠినంగా అంచివేత ధోరణి ప్రదర్శిస్తుందని తెలిపారు. దయచేసి యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో రూపొందించిన ఆరైవ్-ఆలైవ్ ప్రచార పోస్టర్లను అధికారులు ఆవిష్కరించి, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తామంటూ విద్యార్థులతో ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, వెంకన్న, శ్రీనివాస్, కేయుసి ఇన్స్ స్పెక్టర్ రవి కుమార్, పాఠశాల డైరెక్టర్ అనుప్ తో పాటు పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో మానసిక దృఢత్వం, జీవన నైపుణ్యాల పెంపుదలకు 'స్ఫూర్తి' కార్యక్రమం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధి, మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం నర్సంపేట సాంఘిక సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ డా. సత్య శారద, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దాదాపు మూడు గంటల పాటు విద్యార్థులతో గడుపుతూ, వారితో ముచ్చటించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ లక్ష్యాన్ని సాధించాలని భావిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకొని, క్రమశిక్షణతో, ఆసక్తితో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని కలెక్టర్ సూచించారు. మానసిక దృఢత్వాన్ని పెంపొందించే రెండు షార్ట్ ఫిలింలను విద్యార్థులతో కలిసి వీక్షించిన అనంతరం, అందులోని నీతి, సందేశాలను విద్యార్థుల



ద్వారా రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూనిసెఫ్, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాల అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. విద్యార్థులు భయాన్ని జయిస్తే ఏదైనా సాధించగలరని, జిల్లా స్థాయిలో పిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా కార్యక్రమం అమలు చేస్తున్నామని చెప్పారు. ధైర్యం లోపించడం వల్లనే కొంతమంది విద్యార్థులు తమ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నారని, సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే నిజమైన సృజనాత్మకత వెలువడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన భవిష్యత్ పౌరులను తయారు చేయడానికి శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని 111 ప్రభుత్వ , రెసిడెన్షియల్ పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిపుణులతో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీ పరిస్థితులు, అడ్డంకులు, సవాళ్లు, ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకునే అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించి, వారిని మరింత సృజనాత్మకంగా, తెలివైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అంతకుముందు కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, ఫిర్యాదుల పెట్టె, మధ్యాహ్న భోజన పథకం, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను నేరుగా ఫిర్యాదుల పెట్టెలో తెలియజేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన, రుచికరమైన భోజనం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బ్లాంకెట్లను అందజేశారు. కార్యక్రమంలో నర్సంపేట తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత,ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాటించాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అన్ని విభాగాలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి 21మేజర్ న్యూస్): రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్ని విభాగాలలో విధిగా పోలీస్ రవాణా శాఖ సంబంధిత అన్ని విభాగాల అధికారులు విస్తృతం ప్రచారం కల్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.జిల్లాలో మరిపెడ,కురవి, తొర్రూరు ,నెల్లికుదురు, బయ్యారం, హైవేల వెంబడి ప్రమాదాలు జరుగుతున్నాయని, నివారణ కోసం సంబంధిత విభాగాలు ప్రతిపాదనలు సిద్ధం చేసి చిన్నచిన్న రోడ్డు మరమ్మత్తులు ఉంటే వెంటనే సరి చేయాలని,విషయ సూచికలు ఏర్పాటు చేయాలని, త్రాగి వాహనాలు నడపకుండా తగిన జాగ్రత్తలు, తనిఖీలు నిర్వహించాలని,సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి జీబ్రా క్రాసులు ట్రాఫిక్ రూల్స్ పక్కాగా పాటిస్తూ ఉండే విధంగా సామాన్య ప్రజలకు





అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అంతేకాకుండా స్కూల్ బస్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి ఫిట్నెస్ ఉన్నాయా లేవో తనిఖీ చేయాలని, డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకుండా అతనికి తగు ఆదేశాలు జారీ చేయాలని, నిత్యం వారికి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ కంటిచూపు తదితర అన్ని తనిఖీ చేయాలని సూచించారు,ఆర్టీసీ బస్సుల డ్రైవర్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అధిక లోడు, అతివేగం,రాష్ డ్రైవింగ్,లైసెన్స్ లేకుండా ,నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి పైన ప్రభుత్వ సూచనల ప్రకారం జరిమానాలు విధించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో విధిగా హెల్మెట్ ధరిస్తేనే కార్యాలయానికి అనుమతించే విధంగా ముందస్తు సమాచారంతో తెలియజేయాలని సూచించారు.పోలీస్,రవాణా సమన్వయంతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి వారి క్షేమం వారి కుటుంబ క్షేమం కోసం కృషి చేయాలన్నారు.నేషనల్ హైవే, మున్సిపల్, పంచాయితీ రాజ్, రోడ్లు భవనాల శాఖ రహదారుల వెంబడి బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు,ఆర్టీవో జైపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి, పిఆర్ ఈఈలు భీమ్లా నాయక్, విద్యాసాగర్,సంబంధిత విభాగాల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

వరంగల్, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.





రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కెమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాల్టీ లలో ఎన్నికలు నిర్వహనకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు తదితర వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ^ునిసిపాలిటీల పరిధిలో అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ నోడల్ అధికారులు, మునిసిపల్ కమిషనర్లతో మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు.సమావేశంలో నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్లు భాస్కర్, సుధీర్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్

### వందమంది కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

తొర్రూర్ జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ బుధవారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరు కావడం జరిగింది. అనంతరం ఎర్రబెల్లి తన చేతుల మీదుగా మచ్చ సురేష్ కు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏది కూడా అమలు చేయలేదని, రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ మాటలతోనే ప్రభుత్వాన్ని నడుపుతూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తను మంత్రిగా ఉన్నప్పుడు తొర్రూర్ పట్టణ కేంద్రంలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, దానిలో భాగంగానే, మినీ ట్యాంక్ బండ్, దోబిగా ట్ వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్, కులాల వారిగా కమ్యూనిటీ హాల్స్ మోడల్ మార్కెట్ 300 కు పైగా పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు , పోస్టుమార్టం గది, అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఈలోగా ఎన్నికలు రావడంతో తాను అధికారాన్ని కోల్పోవడం మూలంగా, ఈ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు పట్టణ కేంద్రంలో , కొత్తగా ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన ఈ






సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా , ఎవరికి కూడా ఎలాంటి హాని తలపెట్టకుండా అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేశానని అయినా కూడా నాపై మీ అభిమానం కోల్పోయి పదవి పోయిందని, అయినా కూడా నాకు ఎలాంటి బాధ లేదని, కానీ నేను ప్రభుత్వ నిధులతో శంకుస్థాపనలు చేసిన పనులను, నిలిపి వేస్తున్నారని బాధ మిగిలిపోయింది అన్నారు. అందుకనే పట్టణ అభివృద్ధి



లక్ష్యంగా ప్రజల యొక్క సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కోసం నిరంతరం నేను శ్రమిస్తూనే ఉంటానన్నారు. నన్ను నమ్ముకొని ఉన్న కార్యకర్తలను నాయకులను ఎప్పటికీ వెన్నంటే ఉంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల కంటే కొత్త ఉరవడితో ప్రజలు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మాయమాటలతో మోసగించుటకు ప్రయత్నిస్తాదని కావున తొర్రూరు పట్టణ ప్రజలు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీలో నా చేరికకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. నాయందు నమ్మకముంచి నన్ను పార్టీలోకి ఆహ్వానించిన ఎర్రబెల్లి దయాకర్ రావు కి జీవితమంతా రుణపడి ఉంటానని, పార్టీలో తనకు ఏ పదవి ఇచ్చినా బాధ్యతగా పనిచేసి పట్టణ ప్రజలకు తన సేవలందిస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎర్రబెల్లి దయాకర్ రావుకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధం కావాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 21 మేజర్ న్యూస్ భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని స్థాయిల్లో పూర్తి సన్నద్ధతతో ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్కు ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్లు స్వీకరించే కేంద్రాల్లో గోడ గడియారం ఏర్పాటు చేయడంతో పాటు, నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆర్ఓలు,ఏఆర్ఓల నియామకాలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది నియామకంలో 20 శాతం అదనపు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు.నూరు శాతం బ్యాలెట్ బాక్సు సిద్ధంగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలను ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# మేడారానికి పోటెత్తిన భక్తులు

## ఐదుగురు భక్తులకు గాయాలు



తాడ్వాయి జనవరి 21మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరలో బుధవారం భక్తజనం పోటెత్తారు.రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిమంది అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు.దేవతలకు పాత్రమైన పసుపు కుంకుమలతో పాటు బంగారం (బెల్లం) సమర్పించి తమ కోరికలు నెరవేరాలంటూ ఆశీర్వాదాలు పొందారు. మండ మేలిగే పండుగను పురస్కరించుకొని సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలను సుమారు లక్షలాది మంది దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు .మేడారంలో సమ్మక్క గద్దె వద్ద భక్తులు కొబ్బరికాయలు విసరడంతో ఐదుగురు భక్తులు గాయపడ్డారు.రెస్క్యూ బృందాలు వెంటనే స్పందించి బాధితులకు ప్రథమ చికిత్స అందించారు.టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి తరలించి వైద్య సేవలు అందించారు.భక్తులు



ఎవరూ గద్దెలపైకి బెల్లం, కొబ్బరికాయలు విసరకూడదని, నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని ఆలయ కమిటీ, పూజారులు సూచిస్తున్నారు. ఏదైనా ఏది ఏమైనప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతూ అమ్మవార్లను దర్శించుకుని ముక్కులు చెల్లించుకుంటూ ఆశీర్వాదం పొందుతున్నారు. దీంతో మేడారం పరిసరాల్లో జనసంద్రంగా మారింది.పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తిరిగి వెళ్లేందుకు భద్రతా చర్యలు చేపడుతున్నారు.





# స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి21మేజర్ న్యూస్): ప్రజలకు స్పెషల్ డ్రైవ్ ద్వారా త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మిషన్ భగీరథ, ఇరిగేషన్,జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధి అధికారులు, ఎంపీఓలు, అసిస్టెంట్ ఇంజనీర్స్, తదితరులతో కలిసి రానున్న వేసవికాల నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు అవసరాల కోసం ముందస్తు ప్రణాళిక కార్యక్రమం, తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత వేసవికాలంలో జరిగిన అంశాలను పరిగణంలోకి తీసుకొని రానున్న వేసవికాలం నేపథ్యంలో జిల్లాలోని 18మండలాలు,5 మున్సిపల్ పరిధిలో విలేజ్ వాటర్ సప్లై స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని 1522 ఓహెచ్ఆర్ఎస్, 1002ఓపెన్ వెల్స్, 2093హ్యాండ్ పంపులు,తదితర వాటర్ సోర్సులను గమనిస్తూ,పరిరక్షిస్తూ ఉండాలన్నారు.మండల స్థాయి ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని,త్రాగునీరుకు సంబంధించి ఎలాంటి



సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1916 లో సంప్రదించాలని,ఈ టోల్ ఫ్రీ నెంబర్ గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల జల్ జీవన్ మిషన్,గ్రామీణ నీటి సరఫరాల పథకాల అమలు సమీక్ష నిర్వహించి నివేదికలు సమర్పించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, నర్సరీల నిర్వహణ, ఐహెచ్ఎస్, తదితర క్షేత్రస్థాయిలో జరిగే కార్యక్రమాల నిత్య పర్యవేక్షణ ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సూచించారు.అంతేకాకుండా మండల ప్రత్యేక అధికారులు,జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి,జడ్పీ సీఈవో, జిల్లా స్థాయి అధికారుల నుండి గ్రామస్థాయి అధికారి వరకు క్షేత్రస్థాయిలో త్రాగునీరు,సానిటేషన్, పథకాల అమలులో కీలకపాత్ర వహించి ఎలాంటి జాప్యాలు లేకుండా కార్యక్రమాలు నిర్వహించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉజ్వాల...భవిత మీది.. భరోసా మాది

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పాలకుర్తి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు, పిల్లలకు వారి హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఉజ్వల. భవిత మీది - భరోసా మాది అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా పాలకుర్తి మండలం గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



ఉజ్వల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ముఖ్య అతిదులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళలు, పిల్లల హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా





జిల్లా కలెక్టర్ ఫ్లాగ్షిప్ ప్రోగ్రాంని ప్రతి బుధవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లోమహిళా, శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పోలీస్ శాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ ,గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖల భాగస్వామ్యంతో కార్యక్రమం నిర్వహించనున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ఉజ్వల కార్యక్రమం ద్వారా ఐదు శాఖల సమన్వయంతో కృషి చేయన్నుట్లు తెలిపారు. సమస్యలను తెలుసుకొని డిపార్ట్మెంట్స్ వారు కోఆర్డినేషన్ చేసుకుంటూ సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. పోలీస్, ఆరోగ్య, విద్యాశాఖ,ఉమెన్ అండ్ చైల్ డెవలప్మెంట్, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు వీరితో పాటు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పంచాయతీ సెక్రటరీ, ఆశా ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్స్ ఇలా అందరిని భాగస్వామ్యం చేసి ఉజ్వల టీం అనే పేరు తో శారీరక, మానసిక, గృహ హింస, విద్య పరంగా ఇలా ప్రతీ అంశం లో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని సాల్వ్ చేసేందుకు తీసుకోవాలిసిన చర్యలను చేపడ డతారన్నారు. ఆడపిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్న మహిళలు, బాలికలకు అవసరమైన పోషకాహార కిట్లు అందించాలని సూచించారు.డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని ఫోన్ కాల్స్కు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు.ఆన్లైన్ మోసాలు



ఎదురైతే వెంటనే 1930 నంబర్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. చివరగా జిల్లా కలెక్టర్, డీసీపీ విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలియజేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఏసీపీ వర్ధన్నపేట డివిజన్ ,స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ వెంకన్న, వైద్యాధికారులు, జిల్లా సంక్షేమ అధికారి కోదండరాములు గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# స్వచ్ఛ వాలంటీర్ లు చెత్తను అందించడం పై అవగాహన కలిగించాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 35 వ డివిజన్ లో శానిటేషన్,టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్ పరిశీలనలు

వరంగల్ టౌన్, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: స్వచ్ఛ వాలంటీర్ లు చెత్తను అందించడం పై ప్రజలకు అవగాహన కలిగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం క్షేత్ర స్థాయి పరిశీలన లో భాగం గా 35 వ డివిజన్ శివ నగర్, అగర్తల తదితర ప్రాంతాల్లో శానిటేషన్,టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్ సంబంధిత అంశాలను పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ క్షేత్రస్థాయిలో సానిటేషన్ తీరును పరిశీలించి తడి, పొడి చెత్తను హానికర చెత్త ను వేరుగా సేకరిస్తున్నారా లేదా పరిశీలించారు.






అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు తడి పొడి చెత్తను వేరుగా అందించడంపై వాలంటీర్ లు అవగాహన కలిగించాలని, ఇందుకోసం ప్రత్యేకంగా వార్డుల వారీగా వారిని నియమించామని తెలిపారు. వాలంటీర్ లు ప్రజలకు శానిటేషన్ అంశాలపై అవగాహన కలిగిస్తున్నారా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.డివిజన్ లోని కొన్ని ప్రాంతాలలో భవన నిర్మాణాదారులు ర్యాంపులు నిర్మించుకోవడాన్ని పరిశీలించిన కమిషనర్ వాటికి అనుమతులు ఇచ్చారా లేదో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. శివనగర్ వాటర్ ట్యాంక్ డక్ట్ నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడుతూ క్యూరింగ్ పీరియడ్ పూర్తి చేయాలని, పక్కనే ఉన్న రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ , ఏం హెచ్ ఓ డా.రాజేష్, టి పి ఎస్ అవినాష్ టి ఎం సి రమేష్, ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఎంపీడీవోను సన్మానించిన గోవిందు నవీన్ కుమార్, కార్యాలయ సిబ్బంది



పరకాల, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: పరకాల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ ను బుధవారం కార్యాలయ సిబ్బంది, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో పర్యవేక్షకులు శైలశ్రీ , ఏఈ శ్రీలత, ఈసీ రజనీకాంత్, టైపిస్ట్ మసూద్ అలీ ,జూనియర్ సహాయకులు ప్రియాంక, శ్రీలక్ష్మి, కార్యాలయ సహాయకులు వరుణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పరకాలకు తీరం అన్యాయం చేసింది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు

### రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పరకాల పట్టణ ప్రజలు బిజెపి కి అవకాశం ఇస్తే పరకాల అభివృద్ధి చేసి చూపిస్తాం

### డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

### పరకాల పట్టణ సమస్యలపై బీజేపీ నిరసన




పరకాల ,జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పరకాల అభివృద్ధిని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కమిషన్ల కోసమే పనులు ప్రారంభించారని, ప్రస్తుతం కాంగ్రెస్




ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కమిషన్ రాకపోవడంతో అభివృద్ధి పనులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.పరకాల పట్టణంలో టూ లెట్ బోర్డుల పరిస్థితి దయనీయంగా మారిందని, వ్యాపారాలు లేక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉద్యమం జరిగిన సమయంలో అప్పటి ఎమ్మెల్యే విదేశీ పర్యటనల్లో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జిల్లాల పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా పరకాలకు అమరవీర జిల్లా, మెడికల్ కాలేజీ తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంశాలపై స్పందించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ పరకాల అమరవీరుల జిల్లా కోసం రాజీనామా చేస్తే మేము మీకు మద్దతు తెలిపి గెలిపిస్తామని పేర్కొన్నారు. పరకాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని 22 వార్డుల్లో గెలిపిస్తే పరకాల అభివృద్ధిని చేసి చూపెడతామని హామీ ఇచ్చారు.

కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారని, ఢిల్లీ స్థాయిలో పోరాడి అయినా పరకాల అభివృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కమిషన్లకు అతీతంగా పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి, ఆర్పి జయంత్ లాల్ ,దేవునూరి మేఘనాథ్ ,కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ఎర్ర రామన్న ,సంఘ పురుషోత్తం, దగ్గు విజేందర్ రావు ,కుక్కల విజయ్, బాసాని సోమరాజు, ఎరుకల దివాకర్ ,నాగెల్లి రంజిత్, రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ ,పాలకుర్తి తిరుపతి, సల్పాల సురేష్, పైండ్ల రంజిత్, వెలిశెట్టి శారద ,వేముల సదారాణి ,దంచనాదుల సత్యనారాయణ, పావుశెట్టి శ్రీనివాస్, దుబాసి కృష్ణ ప్రసాద్, కక్కు రాజు, బూత్ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, సాదా మధుకర్, కృపేందర్ రెడ్డి, మరాఠి నర్సింగ్, ముత్యాల దేవేందర్, దామ సతీష్, సంగా నరేష్, తడక విక్రం, బీరం రాజిరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు , చంద్రమోహన్ ,పల్లె బోయిన భద్రయ్య, గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు నేను సైతం!

### 16వ వార్డు బరిలో నిలిచేందుకు యువ డాక్టర్ కసరత్తు

### చిన్న వయస్సులోనే వైద్య వృత్తిలో సేవలు..

### రాజకీయంగా సేవ చేసేందుకు కౌన్సిలర్ గా బరిలోకి

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 21 (మేజర్ న్యూస్): ఓవైపు మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ కొంతమంది యువకులు, విద్యావేత్తలు వైద్య వృత్తి చేస్తున్నవారు ప్రజాసేవ కోసం తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఎన్నికల ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగానే ములుగులో అన్ని రాజకీయాల పార్టీ నుండి కొత్త అభ్యర్థులు కౌన్సిలర్ గా ఎన్నికల బరిలోకి వస్తున్నారు. ఈ క్రమంలో 16వ వార్డులో పైడిమల్ల మౌనిక దంత వైద్యురాలు నూతనంగా ఎన్నికల బరిలోకి అతి చిన్న వయసులోనే రాజకీయ ప్రవేశం చేస్తుండడం గమనార్హం. ప్రజల సేవే తన జీవిత లక్ష్యం, నిరుపేదల కోసం అహర్నిశలు కృషి చేస్తు, తన మానవతాన్ని చాటుకుంటూ పేదల పక్షపాతిగా ముందుకు సాగడానికి తాను సిద్ధమవుతున్నట్టు ఈ సందర్భంగా మౌనిక తెలిపారు. చిన్నప్పటి నుంచి ఏజెన్సీ ప్రాంతాల ప్రజల సమస్యలను చూస్తూ, అవగతం చేసుకొని, ఎప్పటికైనా ప్రజల పక్షాన నిలబడి, వారి గొంతుకగా నిలబడాలన్న తపనతో ముందుకు సాగుతు, తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలిచి ప్రజా సేవలో .. నేను సైతం అంటూ ప్రజల ముందుకు పైడిమల్ల మౌనిక వస్తున్నారు. నూతనంగా ఏర్పాటు అయిన ములుగు మున్సిపాలిటీ ఎన్నికలో 16వ వార్డు కౌన్సిలర్ గా బరిలో నిలిచేందుకు యువ వైద్యురాలు పైడిమల్ల మౌనిక కసరత్తు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ములుగు లోని 16 వ వార్డులోనీ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అందరినీ ఆదరిస్తూ ప్రజలతో మమేకమయ్యే స్వభావం ఉండడం వలన ఆమెకు వార్డు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్న ప్రచారం సాగుతోంది. చిన్న వయస్సులోనే వైద్య వృత్తిని ఎంచుకుని పేదలు, బలహీన వర్గాలకు సేవలందిస్తూ ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలబడుతూ, ఆరోగ్య విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సామాజిక సేవలో ముందుండే మౌనిక, తన సేవలను



రాజకీయ వేదికపై మరింత విస్తృతంగా కొనసాగించాలనే ఆశయంతో కౌన్సిలర్ బరిలోకి అడుగుపెడుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

**ప్రజా సమస్యలపై ప్రధాన ఫోకస్**

ములుగు గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పడి అనంతరం ప్రజా సమస్యలు ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా కనిపించడంతో మౌనిక మనస్సు చలించిపోయి, ప్రజా సమస్యలను పరిష్కరించాలంటే ప్రజా ప్రతినిధిగా తన వంతు సేవలను అందిస్తానంటూ ముందుకు వస్తున్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న మౌనిక 16వ వార్డులో మౌలిక వసతుల కొరత, తాగునీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు, రోడ్ల దుస్థితి వంటి అనేక సమస్యలను ప్రత్యక్షంగా చూసిన మౌనిక, వీటికి శాశ్వత పరిష్కారాలు చూపాలనే సంకల్పంతో ప్రజల ముందుకు వస్తున్నట్లుగా తెలుస్తోంది. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, వృద్ధులు-దివ్యాంగులకు సంక్షేమ పథకాల అందుబాటు, పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయడం తన ప్రధాన అజెండాగా పెట్టుకున్నట్లుగా తెలుస్తుంది. వైద్యురాలిగా ప్రజల బాధలను దగ్గరగా చూశాను. ఇప్పుడు రాజకీయంగా సేవ చేసే అవకాశం వస్తే, వార్డు అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తాను. సేవే నా లక్ష్యం ప్రజలే నా బలం అని పైడిమల్ల మౌనిక ధీమా వ్యక్తం చేస్తున్నట్లుగా ప్రచారం సాగుతుంది. ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధత, యువత ఉత్సాహం, సేవాభావంతో ముందుకు సాగుతున్న డాక్టర్ పైడిమల్ల మౌనిక 16వ వార్డు రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం తో పాటు 16 వార్డులో గణనీయమైన అభివృద్ధి జరిగే అవకాశం ఉంది. స్థానికురాలు కావడం చిన్నప్పటినుండి గల్లీలోని ప్రజలందరికీ సుపరిచితురాలు కావడంతో వార్డులో విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా యువ వైద్యురాలు ప్రజాసేవ కోసం ముందుకు రావడం హర్షించదగ్గ విషయం.

# జిల్లా కేంద్రంలో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



భూపాలపల్లి టౌన్, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య:పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జన్మదిన పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తౌటమ్ ప్రభాకర్ శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శేఖర్ నాని, జిల్లా నాయకులు గోరంటల విక్రమ్ సేన, క్యాతం మహేందర్, క్యాతం వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి కూచన కిషన్ ప్రసాద్, బొద్దుల శంకర్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ బస్సుల వినియోగంపై అవగాహన



ములుగు, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహాజాతరకు భక్తులు సురక్షితంగా, సౌకర్య వంతంగా ప్రయాణించాలనే ఉద్దేశంతో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ దర్శనం విజయభాను ఆదేశాల మేరకు ఆర్టీసీ కళాబృందం బుధవారం ములుగు జిల్లాకు చేరుకుని విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ములుగు పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, మదనపల్లి, జగ్గన్నపేట, పత్తిపల్లి, దేవగిరిపట్నం తదితర ప్రాంతాల్లో ప్రజలకు మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులనే వినియోగించుకోవాలని కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు. ములుగు పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక క్యాంపు ద్వారా 24 గంటల పాటు 40 ఆర్టీసీ బస్సులు మేడారంకు తిరుగుతాయని తెలిపారు. 28, 29, 30, 31 తేదీల్లో ములుగు చుట్టుపక్కల గ్రామాల ప్రజలంతా ములుగుకు చేరుకుని ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. మగవారికి రూ.160 టికెట్ కాగా, మహిళలకు ఆధార్ కార్డు ద్వారా మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమని, జాతర స్థలానికి 4-5 కిలోమీటర్ల దూరంలోనే ప్రైవేట్ వాహనాలను నిలిపివేస్తారని, ఆర్టీసీ బస్సుల్లో వస్తే గద్దెలకు సమీపంలోనే దింపుతారని తెలిపారు. కావున భక్తులందరూ ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా, సుఖవంతంగా ప్రయాణించి అమ్మవార్లను దర్శించుకుని తిరిగి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సాంబయ్య, రాజు, రమేష్, కేర్టేకర్ మోహన్ పాల్గొన్నారు.



# తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ధ్వంసం చేస్తారా

### తెలంగాణ వ్యతిరేకులారా ఖబర్దార్

### ప్రజా సంఘాల నాయకుల ఆగ్రహం

మహా ముత్తారం జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన అమరవీరుల స్తూపాన్ని కాంట్రాక్టర్లు, ఆర్ అండ్ బి అధికారులు ధ్వంసం చేసి తొలగించడం సిగ్గుచేటని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో మహాముత్తారం మండలం యామన్ పల్లి చౌరస్తాలో 2013 లో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని తొలగించడం హేయమైన చర్యా అని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన అమరవీరుల స్థూపాన్ని వెంటనే నిర్మించాలని పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ అధికారుల వహించాలని బాపు డిమాండ్ చేశారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మితమైన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కూల్చివేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అలాగే కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి కాంట్రాక్టు లైసెన్సులు రద్దు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు



అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీకా కిరణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవల్లి రావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు, ప్రధాన కార్యదర్శి పుల్యాల సురేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శి కాసర్ల రాజ్ కుమార్, భానోత్ రాజు నాయక్, ఏఐఏ వై.ఎస్ కార్యవర్గ సభ్యులు పులియాల దుర్గేష్ జనగం రాజయ్య పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం సామాన్యుని ఆయుధం



### ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరణలో తహశీల్దార్ రవికుమార్

మల్హర్, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య : సామాన్యుని చేతిలో సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధమని మండల తహశీల్దార్ రవికుమార్ అన్నారు.యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాలెండర్ 2026ను డిప్యూటి తహశీల్దార్ బ్రహ్మేశ్వర్ రావు తో కలిసి బుధవారం తాడిచెర్ల తహశీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భం గా మాట్లాడారు మాట్లాడారు పాలనలో పార దర్శకత, జవాబుదారితనం ఉండాలని,అవినీతి నిర్మూలనకు దోహద పడుతుందని,సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు మేనేజర్ వెంకట్రాజం, కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల,కుమార్ యాదవ్, పాల్గొన్నారు.



## గంగదేవిపల్లిని సందర్శించిన డిల్లీ సచివాలయ అధికారులు


గీసుగొండ జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని డిల్లీకి చెందిన కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులు సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న 70 మంది అధికారులు శిక్షణలో భాగంగా గ్రామాన్ని సందర్శించారు.శిక్షణలో భాగంగా గ్రామ ఆర్థిక వ్యవస్థ,ప్రభుత్వ పథకాల అమలు తీరు,కమిటీల పనితీరు పై వారు అధ్యయనం చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూసం స్వరూప రమేష్,ఎంపీఓ పాక శ్రీనివాసులు,మార్గం కుమారస్వామి,డిప్యూటీ డైరెక్టర్ భగవాన్ పాండ్యా,జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి,పంచాయతీ కార్యదర్శి రమ్య కుమారి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్షింతలు వేసి ఆశీర్వదించిన విఆర్‌కె పురం సర్పంచ్ రమ్య



వెంకటాపురం నూగూరు జనవరి 21 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని తోటపల్లి శ్రీనివాసరావు రజిత దంపతుల కుమారుడు నవీన్ దివ్య దంపతుల పెళ్లికి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో వి బి ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్,వి ఆర్ కె పురం సర్పంచ్ రమ్య,మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి, ఉప సర్పంచ్ పునెం రాజేశ్వరి, వార్డు సభ్యులు బద్ది ప్రశాంత్, బిఆర్ఎస్ తొలి దశ ఉద్యమ నాయకులు గౌరారపు నాగేశ్వరరావు (రెడ్డి), డర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండల కేంద్రంలో చోరీ





జేడీ మల్లంపల్లి(సూర్య మేజర్ న్యూస్): మల్లంపల్లి మండల కేంద్రంలో దొంగతనం జరగడంతో కలకలం రేగింది. మండల కేంద్రానికి చెందిన మెరుగు రవి ఇంట్లో దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఇంట్లోకి చొరబడిన దుండగులు సుమారు 60 గ్రాముల బంగారు ఆభరణాలుతో పాటు రూ.35,000 నగదును దోచుకెళ్లారు. చోరీ విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. అయితే, ఇటీవలి కాలంలో మల్లంపల్లి మండల కేంద్రంలో చోరీలు పెరుగుతిన్నాయని, రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ పెంచాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల ,జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పరకాల పట్టణంలోని 4వ, 16వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ విధానాలపై తీవ్ర అసంతృప్తితో తమ పదవులకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై పోరాటం చేయలేని కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. బిఆర్ఎస్ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. పరకాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, నాయకత్వ లోపాలు, స్థానిక సమస్యలపై నిర్లక్ష్య వైఖరి కారణంగానే పార్టీని వీడుతున్నామని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన నాయకులు స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలోఏకు రమేష్, మోరే రాజకుమార్, గోవిందు రాజేందర్, మోరే సారంగపాణి, బొచ్చు దేవరాజు, గోవింద రాజు, పసుల పవన్ కళ్యాణ్, కోగిల శ్రీకాంత్, గోవింద అజయ్, నిశాంత్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# అవగాహనతో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 21 మేజర్ న్యూస్ :అవగాహనతో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4వ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకరమని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు గత 37 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బుధవారం మంజూరు నగర్లోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం–2026 సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మీ ద్వారా తల్లిదండ్రులకు కూడా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు. నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్ఫోన్ మాట్లాడుతూ నడవడం లేదా వాహనం నడపడం, జిగ్జాగ్గా వెళ్లడం, అతివేగం వంటి కారణాల వల్ల వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఏఎంవిఐలు శ్రీనివాస్, సుందర్ లాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# ఆశ వర్కర్ పై కలెక్టర్, డీఎంహెచ్ఓ కు ఫిర్యాదు



గణపురం రూరల్, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో పనిచేసే ఆశ వర్కర్ పై బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ లకు మండల కేంద్రానికి చెందిన పల్లెబోయిన శివశంకర్ ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే పల్లెబోయిన శివశంకర్ సోదరి కుమారుడు నెలన్నర వయస్సు గల శిశువుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేయవలసిన ఇంజక్షన్ విషయమై ఈనెల 17 శనివారం నుండి ప్రతీ రోజు ఫోన్ ద్వారా సంప్రదించిన సందర్భంలో మీరు వేరే దగ్గర అత్తగారింటి దగ్గర నివాసం ఉంటారు. మీరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కాలేదని ఇక్కడ ఇంజక్షన్ వేయడం కుదరదు బుక్ అక్కడే ఉంటుంది కనుక డాక్టర్ ఒప్పుకోదని చెప్తూ కనీసం 4 రోజులుగా స్థానిక ఏఎన్ఎంకు కూడా సమాచారం అందించలేదని శివశంకర్ తన ఫిర్యాదులు పేర్కొన్నాడు. మళ్లీ అనంతరం 20 మంగళవారం స్థానిక వైద్యురాలు అల్లూరి అనూష ను కలిసి న సందర్భంలో వారు ఎక్కడైనా ఇంజక్షన్ వేస్తారని చెప్పారని. వైద్యురాలు సలహా మేరకుఆశ వర్కర్ ని కలవండి అనగా మళ్ళీ గంగారపు రమ కు ఫోన్ చేసి అడిగిన సందర్భంలో, ఆశా వర్కర్ విధుల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరించడమే కాకుండా, మా ఇంటి వద్దకు వచ్చి అత్యంత దురుసుగా, నోటితో చెప్పలేని విధంగా అవమానకరంగా ప్రవర్తించారని. ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోమని మమ్మల్ని ఏం చేయలేరని మాట్లాడడం బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన అసభ్య పదజాలం, బెదిరింపులు ప్రజాసేవా నియమావళికి విరుద్ధమైన ప్రవర్తనపై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# వట్టి వాగు చింతల గట్టు మేడారంలో గుడి మెలిగే పండుగ



గూడూరు జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య ): చింతల గట్టు వట్టి వాగు సమ్మక్క సారలమ్మ మహా జాతరలో బుధవారం రోజున తొలి అడుగు ప్రారంభమైనది జాతరలో గుడి మెలిగే పండుగను పూజారులు నిర్వహించారు సమ్మక్క సారలమ్మ జాతర ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమాన్ని ఆలయ పూజారి దారం సిద్దు అమ్మవారు గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం ఆలయం ద్వారం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షులు పెనక నాగయ్య కార్యదర్శి ఇసం సహదేవులు వాసం భద్రయ్య సంపవీర స్వాములు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు పూజ మందిరాన్ని గుట్ట గడ్డితో ఆలయ కమిటీ సభ్యులు నిర్మించి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ సామాగ్రి శుద్ధి చేసి ఇక్కడికి ముగ్గులు పెట్టి సమ్మక్క సారలమ్మ జాతరకు రంగం సిద్ధం చేశారు ఈ సందర్భంగా ఆలయ పూజారి దారం సిద్దు మాట్లాడుతూ వట్టేవాగు సమ్మక్క సారలమ్మ జాతర మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో దామరవంచ మచ్చర్ల శివారు వట్టివాగు సమీపంలో కొన్ని సంవత్సరాల నుండి ఆనవాయితీగా సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ జాతరకు మానుకోట నుండి కాకుండా ఖమ్మం వరంగల్ కరీంనగర్ భూపాల్ పల్లి భద్రాచలం సూర్యాపేట జిల్లాల నుండి అత్యధిక భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని ఆలయ ప్రాంగణంలో నాగుపాము రూపంలో వన దేవతలు తమరిని ఆశీర్వదించారని అడవి ఆహ్లాదకరమైన ప్రాంతంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం సమ్మక్క సారలమ్మ తల్లులను భక్తులు దర్శించుకుంటారని అన్నారు.



# దేవరుప్పులలో పలు బాధిత కుటుంబాలకు పరామర్శ

## – మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): బాధిత కుటుంబాలు అధైర్య పడొద్దు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం దేవరుప్పుల మండలంలోని నీర్మాల, పెద్దమడూర్, కామారెడ్డిగూడెం, దేవునిగుట్ట తండా.. పలు గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను సందర్శించి పరామర్శించి అధైర్య పడొద్దు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్ అనంతోజు కృష్ణమూర్తి నల్ల ఉమేష్ సర్పంచ్ లు చింత రవి పానుగంటి గిరి పల్లెర్ల సంధ్యారాణి నవీన్ ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ నాయకులు రాజన్న నాయక్ బండారి రాములు బిల్లా యాదవరెడ్డి జనార్ధన్ నాయక్ మానుపాటి వెంకటేష్ గోపాల్ దాస్ మల్లేష్ చింత పరశురాములు యువజన నాయకుడు వంగ అర్జున్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# రేణుక ఎల్లమ్మ పశువుల దాన దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే



బచ్చన్నపేట జనవరి 21మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్వాల ఎల్లయ్య నూతన రేణుక ఎల్లమ్మ తల్లి పశువుల దాన దుకాణను జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల అజయ్ కుమార్, ఆల్వాల విజయ్ కుమార్ మరియు, సర్పంచుల పురం మండల అధ్యక్షులు మహమ్మద్ ఫిరోజ్,ఇర్రి రమణారెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గంగం సతీష్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ బహిర్ వెంకటయ్య రజిత, వార్డ్ మెంబర్లు అంజయ్య, కర్రె బాస్కర్, దేవరకొండ మల్లేష్, ముద్దసాని నవ్య అనిల్, టౌన్ అధ్యక్షులు గంధం వల్ల నరేందర్,మరియు బిఆరచవతీతీచస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



కాశిబుగ్గ, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య, పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్య దైవమైన మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కాశీబుగ్గ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సంఘం అధ్యక్షులు గుళ్ళపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి గోరంటల మనోహర్, కోశాధికారి పోతన లక్ష్మీనరసయ్య, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి మాటేటి విద్యాసాగర్, ములుక సురేష్ సహాయ కోశాధికారి బండారి రాజేశ్వరరావు, గౌరవ సలహాదారులు అలువాల సదాశివుడు,బేతి అశోక్ బాబు, బండారి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు గుళ్ళపల్లి శివ, కుసుమ నగేష్, దాసి శివకృష్ణ, రామ యాదగిరి, చిలగాని రమేష్, వెంగళ లక్ష్మణ్ కార్యక్రమంలో పాల్గొని శ్రీ భక్త మార్కండేయ మహర్షిచిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాల గేటుకు తాళం

## – ఆందోళనలో విద్యార్థులు

## – ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలి

## – మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొండ శ్రీను



పెద్దవంగర: జనవరి 21:( సూర్య న్యూస్): మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో చిన్నవంగర గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మాణం చేపట్టిన భవనానికి సంవత్సరాలు గడిచిన బిల్లులు రాకపోవడంతో. చిన్నవంగర గ్రామంలోని పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొండ శ్రీను పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. దీంతో విద్యార్థులు పాఠశాల సమయానికి చేరే సమయంలో తాళాలు వేయడంతో టీచర్లు విద్యార్థులు వెనుతిరిగి వెళ్లిపోవడం జరిగింది. కొండ శ్రీను మాట్లాడుతూ పనులు పూర్తి చేసి రెండు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం స్పందన లేదన్నారు. దీంతో విసిగి వేసారి పోయి గేట్లకు తాళాలు వేశామని అన్నారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి సంబంధిత వ్యక్తితో మాట్లాడి నచ్చ చెప్పి పెండింగ్ లో ఉన్న బిల్లుల గురించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానేనే మాట ఇవ్వడంతో గేటుకు తాళం తీశారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నామని అన్నారు. రెండు మూడు సంవత్సరాలనుంచి ఇబ్బంది పడుతున్నా కానీ పిల్లల భవిష్యత్తు కోసం భరించాం. పది పదిహేను రోజులలో బిల్లులు రాకపోతే శాశ్వతంగా గేట్లకు తాళాలు వేయడం జరుగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



నర్సింహులపేట,జనవరి21 సూర్య మేజర్ న్యూస్.నర్సింహులపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు.భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ మాట్లాడుతూ భక్త మార్కండేయ స్ఫూర్తితో పద్మశాలీల ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. అన్ని రంగాల్లో ముందుండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల యాకయ్య,జిల్లా సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్,బాల్యం శ్రీనివాస్,కూరపాటి శ్రీనివాస్,కొండబత్తిని సోమయ్య,పెండెం యాదగిరి,కోట రమేష్, సాగర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



బచ్చన్నపేట జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని,శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయములో ఉత్సవములు ఘనంగా నిర్వహించారు.శ్రీ గణపతి స్వామికి, అభిషేక పూజ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి అభిషేక పూజా కార్యక్రమాలు మరియు నాగదేవతకు అభిషేక పూజ కార్యక్రమాలు మరియు చిన్నారుల భరతనాట్య కార్యక్రమాలు నిర్వహించి శ్రీ స్వామివారికి మొగ్గముచే వస్త్రము తయారు చేయుచి మార్కండేయ స్వామి గుడి నుండి శివాలయము వరకు ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు







దంతాలపల్లి, జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య):మండలకేంద్రంలో శ్రీ చైతన్య పద్మశాలీ సంఘం గ్రామశాఖ అధ్యక్షులు అంకం సతీశ్ ఆధ్వర్యంలో బుదవారం మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరై మార్కండేయ చిత్ర పటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని,ఎన్నికల సందర్భంగా తాను చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వీరబత్తిని శ్రీనివాస్,పొన్నం వెంకటేశ్వర్లు, మార్గం శ్రీనివాస్,కూరపాటి పద్మయ్య,సురేష్,శ్రీకాంత్, జల్ల శ్రీనివాస్,పెండెం రమేష్,శివాజీ, బుదారపు శ్రీనివాస్,కటకం శ్రీనివాస్,అనుమాండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

- ఎస్బిఐ అకౌంటెంట్ బంధం రాము
- ఎస్బిఐ సిఎస్‌పి పాయింట్ ప్రారంభం





నెల్లికుదురు జనవరి 21 మేజర్ న్యూస్(సూర్య) ఎల్లవేళలా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలనిఎస్బిఐ అకౌంటెంట్ బంధం రాము అన్నారు. బుధవారంమండల కేంద్రంలోప్రజలకు అందుబాటులో మరిన్ని సేవలు అందించేందుకు కస్టమర్ సర్వీస్ పాయింట్ ని కోమండూరు లక్ష్మీప్రసాదా చార్యులు పూజలు నిర్వహించిన అనంతరంఎస్బిఐ అకౌంటెంట్ బంధంరాము రిబ్బన్ కట్ చేసి నిర్వాహకులు బి ఇంద్రజ తోకలిసి ప్రారంభిం చారు. వారు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మాజీవైస్ ఎంపీపీ వెంకటేష్,హేమ్ల తండా సర్పంచ్ గుగులోతు అరుణ భాస్కర్,నల్లగుట్టతండాసర్పంచ్ గుగులోతు హేమలత శ్రీను,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యాకూబ్ నాయక్,తొర్రూరు వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ భాస్కర్,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్,గుగులోతు హనుమంతు,రాజు నాయక్,దేవేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

### - భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు



మహబూబాబాద్ టౌన్, జనవరి 21, మేజర్ న్యూస్(సూర్య): శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా స్థానిక భక్త మార్కండేయ శివాలయంలో పూజా కార్యక్రమాలు, జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కైరంకొండ వీరన్న, కోశాధికారి వడ్డేపల్లి రాజేందర్ మరియు పద్మశాలి ప్రముఖులు అనుమాల వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, గౌతమ్, ఉమేష్, శ్రీనివాస్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ సబ్జెక్టు పోస్టును వెంటనే భర్తీ చేయాలి



గార్ల, 21 జనవరి సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు రిటైర్ అయి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కొత్త ఉపాధ్యాయుడిని నియమించక పోవడంతో పదవ తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు శాంతికుమార్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.పరీక్షలు సమీపిస్తున్న ఈ కీలక సమయంలో హిందీ సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు.కావున ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న హిందీ సబ్జెక్టు ఉపాధ్యాయుని పోస్టును వెంటనే భర్తీ చేయాలని, పదవ తరగతి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా అర్హత కలిగిన ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కమ్ముకున్న పొగమంచు







గార్ల, 21 జనవరి సూర్య (మేజర్ న్యూస్) మండలంలో బుధవారం ఉదయం 7:30 గం.ల వరకు మంచు దిట్టంగా పట్టి, సూర్యున్ని సైతం కమ్మేసిన (వీడని) దృశ్యాలు చూడ తరమా...!

# సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## - వ్యవసాయ విస్తరణ అధికారి నల్ల భాస్కర్



దేవరుప్పుల జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పెద్దమడూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) నల్ల భాస్కర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను రెండు రోజులు నిర్వహించామని అన్నారు. రైతులు ఏఈవో ల ద్వారా లేదా సమీపంలోని మీ-సేవా కేంద్రాల ద్వారా రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం-కిసాన్, రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయం సబ్సిడీలు ఇతర ప్రయోజనాలు నేరుగా పొందాలంటే రైతు రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి అని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేయని రైతులకు భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందకుండా పోయే అవకాశం ఉందని తెలియజేశారు. రైతులు అందరూ రిజిస్ట్రీ చేయించుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని, ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే రైతు రిజిస్ట్రీ నమోదు చేసుకునే వారు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, భూ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని రిజిస్ట్రీ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



కొడకండ్ల, జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల,మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని,శ్రీ మార్కండేయ ఫంక్షన్ హాల్ లో భక్త మార్కండేయ స్వామి ఆలయములో ఉత్సవములు ఘనంగా నిర్వహించారు.శ్రీ గణపతి స్వామికి, అభిషేక పూజ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి అభిషేక పూజా కార్యక్రమాలు మరియు నాగదేవతకు అభిషేక పూజ కార్యక్రమాలు మరియు చిన్నారుల భరతనాట్య కార్యక్రమాలు నిర్వహించి శ్రీ స్వామివారికి మొగ్గముచే వస్త్రము తయారు చేయుచి మార్కండేయ స్వామి గుడి నుండి శివాలయము వరకు ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పద్మాశాలి లు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం



## - మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్

కొడకండ్ల,జనవరి 21మేజర్ న్యూస్ (సూర్య)కొడకండ్ల మండలం కడగుట్ట తండాలో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారవాత్ సురేష్ నాయక్ ముఖ్యతిది గా హాజరై విజేతలు బహుమతులు అందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కడగుట్ట తండా గ్రామంలో గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ప్రశాంతంగా ముగియడం సంతోషమన్నారు. శంకర్ (మాజీ విద్యా వాలంటరీ) స్మారకంగా నిర్వహించిన ఈ క్రీడోత్సవాలు యువతను క్రీడల వైపు ఆకర్షించడంలో విశేషంగా నిలిచాయన్నారు. ఫైనల్ పోటీల్లో గుమ్మల బండ తండా గ్రామ జట్టు అద్భుత ప్రదర్శనతో ప్రథమ బహుమతిని గెలుచుకోగా, ద్వితీయ బహుమతి కడగుట్ట తండా గ్రామ జట్టు దక్కించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ఇటువంటి పోటీలు ఎంతో అవసరమని, యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటారని ఆయన అన్నారు క్రీడాకారులను ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు నిరంతరం ప్రోత్సహించాలని, క్రీడా మైదానాలు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రతిభను వెలికితీయవచ్చని ఆయన సూచించారు.కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి మాట్లాడుతూ, గత 15 రోజులుగా ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్న క్రీడాకారులు, నిర్వాహకులు, గ్రామ యువజన సంఘ సభ్యులు, పెద్ద సంఖ్యలో హాజరై క్రీడలను విజయవంతం చేసిన క్రీడాభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, ప్రోత్సాహం అందిస్తే వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాకుబ్ నాయక్, ఏఎంసిడైరెక్టర్ నాగరాజు, వీర్య నాయక్, రవీందర్ సతీష్ ,గ్రామ పెద్దలు, యువజన సంఘ నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# చిన్న రామచెర్ల గ్రామంలో మద్యపాన నిషేధం

## - మద్యం అమ్మిన వారికి లక్ష రూపాయల జరిమాన



బచ్చన్నపేట జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : చిన్న రామన్ చర్ల గ్రామ ప్రజలు ఈ రోజు జరిగిన గ్రామ సభలో చేసిన తీర్మానాకి సంపూర్ణ మద్దతు తెలిపా రు గ్రామ అభివృద్ధిలో మొదటి గ్రామ సభలో పాలక వర్గం చేసిన తీర్మానం గ్రామలో మద్యపాన నిషేధం1.2.2026 రోజునుండి చిన్న రామచర్ల గ్రామం లో మద్యపాన నిషేధం అమలులో ఉంటుంది కావున గ్రామ ప్రజలు సహకరించ గలరు అని పాలకవర్గ సభ్యులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యపాన విక్రయాలు జరిగితే మద్యం అమ్మిన వారికి 1 లక్ష రూపాయలు జరిమానా అమ్ముతుండగా ఆధారాలతో సహా చూపించిన వారికి 10000 బహుమతి ప్రకటించడం జరిగింది.అదే విధంగా మద్యపాన నిషేధ కమిటీ కూడా 15 మందితో వెయ్యడం జరిగింది. చైర్మనగా,సర్పంచ్ అజం వైస్‌చైర్మన్‌గా ఉప సర్పంచ్ కత్రి యాదయ్య,కన్వీనర్ గా అన్నబోయిన రాజు,మరియు ఇద్దరు వార్డు సభ్యులు గ్రామ యువకులు గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# మార్కెట్‌కు మూడు రోజులు సెలవు ఇవ్వాలి

## - వినతి పత్రం అందజేత



కేసముద్రం,జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): మేడారం జాతర పురస్కరించుకొని ఈనెల 28 నుండి 30 తేదీ వరకు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు ఇవ్వాలని కోరుతూ ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యం లో బుధవారం మార్కెట్ సూపర్వైజర్ సునీల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐసిటి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతర మేడారం జాతర అని,అట్లాంటి జాతర కు కార్మికులు వెళ్లి రావడానికి మార్కెట్ కు సెలవు ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామ వెంకన్న,బోడ వీరన్న నాయక్,సోమారపు యాకన్న,దుగ్గిరాల వెంకన్న, సింగిరెడ్డి కర్ణాకర్,అందే భాస్కర్, ఆంగోత్ కృష్ణ,శ్రీను,రాజు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముఖ్య సమావేశం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 21 మేజర్ న్యూస్) : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు జి దేవరాజన్, రాష్ట్ర కన్వీనర్ అంబటి జోర్జిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అందె బీరయ్య, ప్రసాద్, జనగామ జిల్లా కన్వీనర్ ఈగం శ్రీనివాస్, జనగామ పట్టణ కన్వీనర్ బొమ్మిశెట్టి యాకయ్య మరియు ఇతర రాష్ట్ర నాయకులు, జిల్లా కన్వీనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీని ప్రతి గ్రామంలో మండలాలలో నియోజకవర్గాల్లో జిల్లాలో బూతు సాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు అదేవిధంగా ప్రతి గ్రామాల్లో మండలాలలో నియోజకవర్గాలలో జిల్లా స్థాయిలో తెలంగాణ రాష్ట్రం మొత్తం లో ఒక్క కోటి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సభ్యత్వాలు చేయాలని కోరారు రేపు జరగబోయే మున్సిపల్ ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీ కౌన్సిలర్ స్థానాలను గెలిపించాలని సూచించారు.

# మండలంలోని ఎన్ని రకాల ఆఫీసులు ఉంటాయి

- తహసిల్దారు వారి కార్యాలయంసేవలు
- పోలీసు వారి సేవలు
- మండల అభివృద్ధి కార్యాలయ సేవలు
- మండల వనరుల వినియోగ కేంద్రం సేవలు
- ప్రభుత్వ దవాఖానలు వాటి ఎవరు



కొడకండ్ల,జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) బుధవారం మండలం లోని వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయంలో పొందే సేవలమీద విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహనా కల్పించాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాలుగు ఐదు తరగతులు చదువుచున్న విద్యార్థులను మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,లో ఉచిత మందులు మరియు ఆపరేషన్లు మొదలగు సేవలు, విద్యావనరుల కేంద్రంలో ఉచిత విద్య, పుస్తకాలు, మొదలగు,పోలీస్ స్టేషన్ ప్రజల రక్షణ శాంతిభద్రతలు మొదలగు సేవలు,తహసీల్దార్ కులం, ఆదాయం, భూములకు సంబంధించిన రికార్డులు, మొదలగునవి, మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలకు పెన్షన్ మరియు గ్రామ పాలకు సంబంధించిన అధికారులు మొదలగు కార్యక్రమాలు చేస్తారు, ప్రజలకు ఏలాంటి సేవలు లభిస్తాయో ఏ అవసరాలకు ఎవ్వరిని సంప్రదించాలి అని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ ఉపాధ్యాయులు ఉమేష్ వేణు వెంకటయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# సైకిళ్లు, డ్యూయల్ డెస్క్ బెంచీల విరాళం



కాట్రపల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం మిడ్ వెస్ట్ లిమిటెడ్ ఆధ్వర్యం లో బుధవారం సుమారు రూ.3 లక్షల విలువైన 32 సైకిళ్లు,20 డ్యూయల్ డెస్క్ బెంచీలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మిడ్ వెస్ట్ లిమిటెడ్ తరఫున జీఎం మూల వినయేందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, హెచ్ఆర్ రామకృష్ణ, విజయపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొనగా పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కన్నెబోయిన శ్రీనివాస్



కేసముద్రం,జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్ మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం కేసముద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ పార్టీ ఖండువా కప్పుకొని అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరారు. బీఆరచవతీతీచస్ పార్టీలో చేరిన వారిలో కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్ తో పాటు బోడ నిఖిల్ యాదవ్,నూకల హరీష్ యాదవ్,ఐరండ్ల గణేష్ యాదవ్, దూదిమెట్ల మల్లికార్జున్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆరచవతీతీచస్ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, నరసింగం వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల సుధాకర్, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష విధించిన కోర్టు

## – ఎస్ఐ శ్రావణ్ కుమార్



లింగాలఘణపురం జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తులపై ఏజేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి సందీపా కె. కఠిన శిక్షలు ఖరారు చేశారు. పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు కోర్టు మొత్తం రూ. 20,000/- జరిమానా విధించడంతో పాటు, ఒకరికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.నిందితుల వివరాలు:సిహెచ్ కుమారస్వామి (35): తండ్రి యాదగిరి, నివాసం: కుందారం గ్రామం. ఇతనికి భారీ జరిమానా విధించబడింది.ధర్మపురం ప్రేమ్‌చంద్ (26): తండ్రి శీను, వృత్తి: డ్రైవర్, నివాసం: హైదరాబాద్. ఇతనికి జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష విధించబడింది.ఎస్ఐ గారి హెచ్చరిక: ఈ సందర్భంగా లింగాలఘణపూర్ ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తారని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించి సురక్షితంగా ప్రయాణించాలని కోరారు.

సూర్య



# భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత పాత్ర కీలకం

- ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు
- ఎల్. డి. ఎం మూర్తి



దేవరుప్పుల జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందని ఎల్.డి.ఏం మూర్తి అన్నారు. బుధవారం దేవరుప్పుల మండలంలోని పడమటి తండా గ్రామంలో వీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.డి.ఏం మూర్తి పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకాలపై ఆయన అవగాహన కల్పించారు. బ్యాంక్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్, ఇన్ ఆక్టివ్ అకౌంట్, కేవైసీ, సైబర్ క్రైమ్స్ పై చర్చించారు. ప్రజలందరూ తమ అకౌంట్లోని డిపాజిట్లు, విత్‌డ్రాలు బ్యాంకులోనే కాకుండా ఎటిఎం లలో కూడా తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీబీ సింగరాజుపల్లి చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ టీజీబీ బ్యాంక్ సిబ్బంది వీడ్స్ కౌన్సిలర్ ప్రశాంత్ రవి వర్మ స్వాతి గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి,
- చిన్నపిల్లలకు బండి ఇవ్వకూడదు
- మద్యం సేవించి వాహనం నడపకూడదు
- త్రిబుల్ రైడింగ్ చేయకూడదు
- ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్




ఆత్మకూరు జనవరి 21, మేజర్ న్యూస్( సూర్య) ఆత్మకూరు మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదు, మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వకూడదని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసే సమయంలో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ ఎదురు చూస్తారని ఒక ఆలోచనతో జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై లు పి.తిరుపతి ,రవీంద్ర చారి ,పోలీసుల బృందం , వాహనదారులు ,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ ఉమామహేశ్వర స్వామి సేవలో డీసీపీ



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 21 మేజర్ న్యూస్): జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ గారి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యగారు సాంబ మూర్తి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలోని లింగాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్ స్వయంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక హారతి సమర్పించారు. మాఘమాస ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన డీసీపీ , జిల్లా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

# నూతన ఎమ్మార్వో ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు కల్లెం రమేష్



బచ్చన్నపేట జనవరి 21మేజర్ న్యూస్ (సూర్య ) బచ్చన్నపేట మండలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో హుస్సేన్ ను కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు మరియు చిన్నరామచర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బెజగం నరేష్ లు నూతన ఎమ్మార్వో హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆరచవతీతీచ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కారు ద్విచక్ర వాహనం ఢీ

- ఒకరి పరిస్థితి విషమం
- మరొకరికి తీవ్ర గాయాలు...



పెద్దవంగర జనవరి21 ( సూర్య న్యూస్): కారు.. ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొన్న సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై సీహెచ్.ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా కొడకండ్ల మండలం రంగాపురం గ్రామానికి చెందిన వల్లపు రమేష్, కన్నబోయిన అనిల్ పోచారం గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో తొర్రూరు వైపు కారు వెళ్తుండగా ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్రగాలైనట్లు తెలిపారు. ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరి పరిస్థితి విషమంగా మారడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో తొర్రూరు పట్టణ కేంద్రంకు తరలించారు. కాగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

## - పాల్గొన్న మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి

లింగాలఘణపురం జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మున్సిపల్ ఎన్నికలలో అందరం కలిసి కట్టుగా పని 18కి 18వార్డులు గెలిచి చరిత్ర సృష్టించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కోసం, అవినీతిరహిత పాలన కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని 18వార్డులకు గాను 18వార్డులలో వార్డు కమిటీలను, పరిశీలకులను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార బాధ్యతలను అప్పగించారు. రేపు సాయంత్రం లోగ వార్డుల వారీగా ఒక్కో వార్డు నుండి 2లేదా 3 పేర్లతో ఆశావాహులజాబితా అందించాలని తెలిపారు. కమిటీ సభ్యులు, పరిశీలకులు గెలిచే అభ్యర్థుల పేర్లను సూచించాలని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని స్పష్టం చేశారు. ఎవరూ కూడా మున్సిపాలిటీ ఎన్నికలను ఆశమాషిగా తీసుకోవద్దని సూచించారు. మున్సిపాలిటీ చేసింది





మనం, మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు తీసుకువచ్చింది మనం ఈ విషయాన్నీ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మరో 50కోట్లు తీసుకువచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 100శాతం విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు ఐలయ్య, శివ కుమార్, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జగదీశ్వర్ రెడ్డి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, బెలిదే వేంకన్న, మండల పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు, వార్డు కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నేటిదినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ

- ప్రజలకు ప్రభుత్వానికి వారధి సూర్య నేటి దినపత్రిక
- బచ్చన్నపేట ఎస్సై ఎస్కే హమీద్, ఎమ్మార్వో ఐ హుస్సేన్





బచ్చన్నపేట జనవరి 21,సూర్య ( మేజర్ న్యూస్ ) బచ్చన్నపేట మండల ఎస్సై ఎస్కే హామీద్ మరియు బచ్చన్నపేట తాసిల్దార్ ఐ హుస్సేన్ చేతుల మీదగా సూర్య నేటి దినపత్రిక పత్రిక క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా ఉంటూ ప్రజల సమస్యల పై నిరంతరం పోరాటడుతూ ఉండేది జర్నలిస్టే అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వంనికి వారధిగా ఉంటు ప్రజల సమస్యల కు అండగా ఉండాలని వారు అన్నారు. సూర్య నేటి దినపత్రిక ప్రజల మనన్నలు పొందిది వాస్తావలు ఉన్నది ఉన్నట్టు అందించే పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమలో ఆర్ ఐ వంశీకృష్ణ హెడ్ కానిస్టేబుల్ నర్సిరెడ్డి , రాకేష్, కళ్లెం రమేష్, బెజగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు,పిల్లలు పోషకాహార నియమాలు పాటించాలి

## - సర్పంచ్ భూక్యా భాస్కర్



నల్లబెల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య, మండలంలోని నందిగామ గ్రామము లో సెంటర్ నెంబర్ 2 అంగన్వాడీ కేంద్రాములో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం , పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలామృతం, గుడ్లు, పాలు తదితర పోషకాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం పిల్లలు, గర్భిణీ స్త్రీలకు అందుతున్న పోషకాహారం నాణ్యత, పంపిణీ విధానాలపై సర్పంచ్ ఆరా తీశారు. భూక్యా భాస్కర్ మాట్లాడుతూ, ఆహారంలో సమతుల్యత, వైవిధ్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒకే రకమైన ఆహారాన్ని అధికంగా తీసుకోకుండా, కేలరీలు మితిమీరకుండా ఆహార నియమాలు పాటించాలని సూచించారు. అలాగే కార్యక్రమంలో మహిళ సమైక్య అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ పిల్లలకు రెండేళ్ల వయస్సు వరకు తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. నిత్యం ఆకుకూరలు,కూరగాయలు,పండ్లు ఆహారంలో చేర్చుకోవాలని,శుభ్రమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. నందిగామ గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ది రాజు రాజు మాట్లాడుతూ ఎక్కువగా నీళ్లు తాగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత , ఆయా కలమ్మా, స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైనందుకు సహకారం అందించండి



## - విద్యార్థి అసిఫ్

నెల్లికుదురుజనవరి 21 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన అసిఫ్ అనే ప్రతిభావంతమైన విద్యార్థి నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుకుంటూన్నాడు, బుధవారం క్రీడలలో తన అవసరాల నిమిత్తందాతల సహకారంకోసం విలేకరులతో మాట్లాడుతూ షూటింగ్ బాల్ క్రీడలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూజిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఎన్నో పోటీలలో పాల్గొన్నానని,ఇటీవల వికారాబాద్ జిల్లా తాండూర్?లో నిర్వహించిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లోమహబూబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిఐదవ జోన్ నేషనల్ (జాతీయ స్థాయి) పోటీలకు ఎంపికయ్యాను. అయితే నిరుపేద కుటుంబానికి చెందిన నాకుతండ్రి లేడని తల్లి కూలి పనులు చేస్తూతనను చదివిస్తూ, క్రీడల్లో ప్రోత్సహిస్తూ వస్తుందని,కానీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల కారణంగాజాతీయస్థాయిపోటీల్లో పాల్గొనే ఖర్చులు భరించే స్థోమత తమకులేకపోవడంతోదాతలు, క్రీడాభిమానులు, సేవాభిలాషులు ముందుకు వచ్చి నాకు ఆర్థిక సహాయం అందించిజాతీయ స్థాయిలో మాత్రమే కాకుండాఒలింపిక్ స్థాయికి ఎదిగే అవకాశాన్ని కల్పించాలని వినమ్రంగా కోరుతున్నాను.

# ప్రజల చూపు బీజేపీ వైపు

## - డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జనవరి 21,సూర్య ( మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ రాడ్ బెండింగ్ సంఘం అధ్యక్షుడు కట్యాల రవి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీలోకి చేరిన 40 కుటుంబాలు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతు బి.ఆర్.ఎస్ 10 సంవత్సరాల పాలనలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, ఇంటికి ఒక ఉద్యోగం ఎక్కడికి పోయినాయి బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని మీము ప్రజా పాలన అందిస్తామని 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాడు పథకాల అమలులో విఫలమై మరియు ఇచ్చిన మాటలను గాలికి వదిలేసి మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయి అని ఉన్న రోడ్ల మీద రోడ్లు పోసి రోడ్లు లేని దగ్గర గాలికి వదిలేసి పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్, శీలం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగిడి మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, యువ మోర్చ జిల్లా జనరల్ సెక్రటరీ అచ్చ దయాకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లంకొండ శ్రీను, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, అశోక్, బొంతరబోయిన రమేష్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, మరియు జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో 22వ వార్డులో అధ్వాన పరిస్థితి

### - రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జనవరి 21,సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీలోని పాత 6వ వార్డు ప్రస్తుత 22వ వార్డు లో అద్వాన పరిస్థితిలో ఉన్న సైడ్ కాలువలు మరియు సి.సి రోడ్లను పరిశీలించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . నిను అభివృధి చేసిన అంటే నిను అభివృద్ధి చేసిన అని చెప్పుకుంటున్న మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు ప్రస్తుత శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మీరు చేసిన వందల కోట్ల అభివృధి ఎక్కడ, అభివృధి చేస్తున్నాం అని చెప్పుకుంటూ ఉన్నా సి.సి రోడ్లను తోలగించి మళ్ళీ పోయడం ఎవరి లాభం కోసం, అసలు సీ.సి రోడ్లు లేని వాడలు మీకు కనిపించడం లేదా ఇప్పటికైనా అధికారులు మరియు ప్రభుత్వం కళ్ళు తెరిచి అభివృధి సక్రమంగా జరిగే లాగా చూడాలని ప్రజల తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉజ్వలయోజన పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### - గ్రామ సర్పంచ్ మాదరి ప్రశాంత్



నెల్లికుదురు జనవరి 21 మేజర్ న్యూస్(సూర్య) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినఉజ్వల యోజన పథకాన్నిఅర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనిసర్పంచ్ మాధరి ప్రశాంత్ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాసులనుగ్రామసర్పంచ్ మాదరి ప్రశాంత్ చేతుల మీదుగా లబ్దిదారులు నర్సింగ మానస శ్రీకాంత్ శ్రీధర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ పొయ్యినిపంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూఉచితంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకాన్ని పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని మాదరి ప్రశాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ దారం సందీప్, స్థానిక వార్డు మెంబర్ అరపెల్లి వినోద్, అరపెల్లి పవన్ కుమార్,అరపెల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో రాయ్ ఫిట్‌నెస్ స్టూడియో ఘన ప్రారంభం

### - ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

### - గోపాల్, రాజు ఆధ్వర్యంలో ఆధునిక జిమ్ ఏర్పాటు






నర్సంపేట, జనవరి 21 సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట పట్టణంలోని ద్వారకాపేట్ రోడ్డులో ఏర్పాటు చేసిన రాయ్ ఫిట్‌నెస్ స్టూడియో (యునెక్స్ జిమ్) ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ జిమ్‌ను ప్రొప్రైటర్లు గోపాల్, రాజు ఆధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యమే మన జీవితానికి మూలాధారం అని పేర్కొంటూ, యువత రోజువారీ జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. మహిళలు, పురుషులు అందరికీ అనుకూలంగా ఈ జిమ్‌ను రూపొందించారని ఆయన ప్రశంసించారు.రాయ్ ఫిట్‌నెస్ స్టూడియోలో స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఆధునిక జిమ్ వర్కౌట్స్, కరాటే తరగతులు వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా సభ్యత్వాలపై ప్రత్యేక రాయితీలు కూడా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిమ్ ట్రైనర్లు, పట్టణ ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించిన పద్మశాలీలు



శాయంపేట, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ సముదాయంలో మరియు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మార్కండేయ జయంతి ఉత్సవాన్ని పద్మశాలీ కులస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో చైర్మన్ బాసని సూర్య ప్రకాష్, మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర కార్మిక బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు శ్రీ శివ మార్కండేయ మహర్షి స్వామి అభిషేకం, 10 గంటలకు స్వామి వారి వ్రతం, 11 గంటలకు మార్కండేయ స్వామి హోమం అర్చకులు మర్త రాజ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల అధ్యక్షులు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ మహర్షి చిత్రపటానికి పద్మశాలి కులస్తులతో కలిసి పూలమాలలు వేసి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుకుండా మహర్షి కుమారుడైన మార్కండేయుడు చిన్నతనంలోని మృత్యువుని జయించి మహాశివుని ఆశీస్సులతో చిరంజీవులు గా మారాడని కొనియాడారు. పద్మశాలి సమాజానికి మార్కండేయ మహర్షి కుల దైవంగా ఉన్నాడని గొప్ప శివకు భక్తునిగా మారి సృష్టి చక్రంలో 16 సంవత్సరాల వయసులోనే చిరంజీవులలో ఒకరని తెలిపారు. శ్రీ భక్త మార్కండేయుని ఆశీస్సులు పద్మశాలి సమాజానికి నిత్యం ఉండాలని ప్రార్థించారు. అనంతరం ప్రజలకు పండ్లను, స్వీట్లను పంపిణీ చేశారు. శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ సముదాయంలో శ్రీ భక్త మార్కండేయ మహర్షి పూజల అనంతరం మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాసని లక్ష్మీనారాయణ, వంగరి సాంబయ్య, బాసని సదాశివుడు, బాసని ప్రకాష్, చిందం రవి, కుసుమ శరత్, బాసని వెంకటపతి, వెంకటేశ్వర్లు, సామల బిక్షపతి, బాసని బాలకృష్ణ, వడ్డేపల్లి శ్రీనివాస్, దిడ్డి ప్రభాకర్, వనం దేవరాజు, బాసని నవీన్, బూర లక్ష్మీనారాయణ, కోమటి శేఖర్, తుమ్మ ప్రభాకర్, పూల ఐలమల్లు, గడ్డం వెంకటేశ్వర్లు, రంగు అయిలు మల్లు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నేటిదినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ

### - ప్రజలకు ప్రభుత్వానికి వారధి సూర్య నేటి దినపత్రిక

### - ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్



ఆత్మకూరు జనవరి 21,సూర్య (మేజర్ న్యూస్) : ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్ చేతులమీదగా సూర్య నేటి దినపత్రిక పత్రిక క్యాలెండరు ఆవిష్కరణ చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా ఉంటూ ప్రజల సమస్యల పై నిరంతరం పోరాటడుతూ ఉండేది జర్నలిస్టే అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటు ప్రజల సమస్యల పరిష్కరిస్తూ ప్రజలకు అండగా ఉండాలని సీఐ సంతోష్ అన్నారు. సూర్య నేటి దినపత్రిక ప్రజల మన్ననలు పొందుచూ వాస్తావలు ఉన్నది ఉన్నట్టు అందించే పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమలో పాత్రికేయులు తోగరు కరుణాకర్, అర్షం మధుసూదన్, వంగేటి .ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల విషయమై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం

## - ఆర్ ఐ మజీద్..
## - అసైన్డ్ భూములను పరిశీలించిన ఆర్ ఐ మజీద్..



కేసముద్రం,జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): ఇంటికన్నె రెవెన్యూ శివారులో అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న పలువురు రైతులు తాము సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి విన్నవించగా, స్పందించిన హుస్సేన్ నాయక్ విషయాన్ని కమిషన్ ద్వారా లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్ కు తెలియజేయ గా, స్పందించిన జిల్లా కలెక్టర్ విషయాన్ని మండల తహసీల్దార్ కు తెలిపారు. దీంతో బుధవారం కేసముద్రం మండల తహసిల్దార్ జి. వివేక్ ఆదేశాల మేరకు ఆరచవతీతీచ మజీద్ సంబంధిత రైతుల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మజీద్ మాట్లాడుతూ..ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులలో కంచు రమేష్, కంచు గౌరయ్య, కంచు సురేందర్, బానోత్ సంపత్, భూక్య రవి, జాటోత్ వీరు, యాదగిరి, మంగ్య, మోహన్,శివ, అస్లీ, ముత్తమ్మ, బుచ్చయ్య,సాయి,రాము తతలు ఉన్నారు.

# పొదుపు చేయండి ధీమాగా జీవించండి

## - చేయూత పొదుపు సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్ పిలుపు





ఆత్మకూరు జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): చేయూత పురుషుల పొదుపు సంఘం మూడవ వార్షిక మహాసభ హౌస్ బుజుర్గు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం చేయూత పొదుపు సంఘ అధ్యక్షులు నీల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహ సదస్సు కు హాజరైన సంఘ సభ్యులందరికీ లెక్కలతో కూడిన వ్రాతపూర్వకమైనటువంటి ఇరవై ఆరు పేజిల నివేదిక అందించి చదివి వినిపించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్ మాట్లాడుతూ నవంబర్ 2022న ఏర్పడినటువంటి సంఘం ఇప్పటివరకు 330 మందితో ముప్పై ఐదు లక్షల రూపాయల నిధులు సమకూర్చుకున్నామన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి పౌరునికి సంఘంలో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని , సభ్యత్వం పొందినటువంటి సభ్యులు వారి కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం సంఘం నుండి అప్పులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పు తీసుకున్నటువంటి సభ్యులు సక్రమంగా తన యొక్క అప్పును పొదుపును ప్రతినెల సక్రమంగా చెల్లించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. 38 నెలలక్రితంఎర్పడిన ఈ సంఘం ఈ సంవత్సరం 138 మందికి 25 లక్షలరూపాయలు అప్పులు ఇచ్చి అవసరాలు తీర్చడం జరిగిందని, 4,78000రూపాయలు సంఘానికి ఆదాయం రావటం జరిగినదన్నారు. ప్రతి సభ్యునికి బోనస్ రూపంలో తిరిగి వారి ఖాతాకి జమ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సభ్యత్వాన్ని పెంచి అప్పు అర్హత కూడా పెంచి వారి యొక్క కుటుంబ అవసరాలు తీర్చే విధంగా ఈ సంఘం తోడ్పాటిస్తుందని. చనిపోయినటువంటి సభ్యులకు విపత్తుసహాయం ఒక్కరికి 20000/ ఇవ్వటం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అమితరెడ్డి, సంఘ పాలకవర్గ సభ్యులు సయ్యద్ కరిం, సయ్యద్ మౌలా, బొడిగె రాంబాబు,నీలం కుమార్, షేక్ హుస్సేన్, సయ్యద్ యాకుబ్, శ్రీపతి శోభ, మంగళపెల్లిరజిత, సంఘ సభ్యులు 300 మంది పాల్గొన్నారు

# లెనినిజం మానవ సమాజం ఉన్నంతకాలం అజేయంగా ఉంటుంది

## - సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి



నల్లబెల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య , పెట్టుబడి దారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా మార్క్సిజం సిద్ధాంతాన్ని అన్వయించి, అక్టోబర్ 17 న విప్లవం ద్వారా రాచరిక జార్ చక్రవర్తి పాలనను కూలదోసి కార్మిక కర్షక రాజ్యాన్ని నిర్మించిన విప్లవం ప్రధాత కామ్రేడ్ లెనిన్ అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సిపిఐ ఆధ్వర్యంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లెనిన్ మరణించి 102 ఏండ్లు అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఆలిన దేశాల్లో సంక్షేమ రాజ్యాలు అవతరించడానికి లెనినిజమే ప్రధాన కారణమన్నారు. లెనిన్ స్థాపించిన సోషలిస్టు సోవియట్ యూనియన్ ఉండటం వల్లనే సామ్రాజ్యవాదం వెర్రి తలలు వేయకుండా ప్రపంచాన్ని కాపాడి రెండవ ప్రపంచయుద్ధం లో విజయం సాధించడానికి కారణం లెనినిజమే ప్రధాన భూమిక వహించందన్నారు.. స్వాతంత్ర్యం అనంతరం నుంచి నేటికీ భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎదగడానికి, సంక్షేమ సామ్యవాద రాజ్యంగా నిలబడటానికి లెనినిజమే కారణమన్నారు. దోపిడీ లేని వర్గ రహిత ప్రపంచం కోసం తపనపడ్డ లెనిన్ ఆశయాలను భారతదేశ యువతరం స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పరికి రత్నం రత్నం మనుగొండ ప్రసాద్, కనుక రవి చందర్ మహమ్మద్ అహమ్మద్ హుస్సేన్ కోలా లింగయ్య కొండి అశోక్ గుండెబోయిన ఐలయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# అత్తింట్లో అల్లుడు దొంగతనం

## - చేదించిన పోలీసులు కేసు నమోదు



బయ్యారం,జనవరి 21.మేజర్ న్యూస్ సూర్య, బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు గ్రామపంచాయతీ పరిధిలో గోలి కలమ్మ ఇంట్లో ఈ నెల 19న దొంగతనం చేసి ఒకటిన్నర తులాల బంగారం పోవడంతో బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషనులో పిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు.ఎసచవతీతీచ తిరుపతి విచారణ చేసి కేసు చేదించారు. కారేపల్లి గ్రామానికి చెందిన దారా రాంబాబు అత్తింట్లో అల్లుడే దొంగతనం చేసినట్లుగా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి బుదవారం రిమాండ్ చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో సీఐ పేర్కొన్నారు.

# నెల్లూట్ల గ్రామ నివాసి ఉప్పల రమేష్ మృతి

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్, ప్రజా ప్రతినిధులు



లింగాలఘణపురం జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘనపురం మండలం నెల్లూట్ల గ్రామానికి చెందిన ఉప్పల రమేష్ నిన్న ఆకస్మికంగా మరణించారు. వారి మరణవార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ రమేష్ నివాసానికి వెళ్లి, వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ మరియు ఇతర నాయకులు పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రమేష్ మరణం గ్రామస్థులకు తీరని లోటని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు:దామెర కావ్య ప్రభాకర్ (ఉప సర్పంచ్), బత్తిని అశోక్ కుమార్ గౌడ్ (గ్రామ శాఖ అధ్యక్షుడు),గుర్రం బాలరాజు గౌడ్ (పిఎసిఎస్ డైరెక్టర్),కుర్రేముల రమేష్ గౌడ్,శివరాత్రి ఎల్లయ్య,కొత్తకొండ గంగాధర్,మరియు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఏర్పాటు

## - బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ అధ్యక్షులుగా గుర్రం రమేష్





కొడకండ్ల, జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) బుధవారం కొడకండ్ల, మండల కేంద్రంలోని బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ అధ్యక్షులు మరియు కోశాధికారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షునిగా గుర్రం రమేష్ మరియు కోశాధికారిగా కొండ్రాతి నరేష్ ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక ప్రక్రియను సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకు సంధ్యారాణి అలాగే గౌరవ ఎలక్షన్ ఆఫీసర్స్ చిలుసాని రవి రాపోలు, వేణు దగ్గరుండి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షులు గుర్రం రమేష్ మాట్లాడుతూ గౌరవ సభ్యుల నమ్మకాన్ని కోల్పోకుండా బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తానని సామాజిక బాధ్యతను గుర్తు ఎరిగి ఉంటానని రానున్న రోజుల్లో ఎంతోమంది కి సహాయాల అందించే స్థాయికి సొసైటీని తీసుకొస్తానని తెలుపడం జరిగింది.

# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అయినా హరీషన్న లాంటినాయకున్ని నోటీసులతో అడ్డుకోలేరు



జెడి మల్లంపల్లి జనవరి 21 సూర్య మేజర్ న్యూస్: మల్లంపల్లి మండల్ యూత్ అధ్యక్షుడు మొర్రిరాజుయాదవ్ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఇస్తానన్న 6 గ్యారంటీలకు అమలు చేయాలని ఈప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నందుకే హరీషన్నకు ఈ నోటీసులు ఇవ్వడం జరుగుతుంది ఈ ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చిన ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఆరోజు తెలంగాణ ఉద్యమం నుండి ఈరోజు వరకు ప్రజలపక్షాన నిలబడి కొట్లాడుతున్నమహా నాయకుడు హరీషన్న ఈరాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు మరియు రాష్ట్రప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజలపక్షాననిలబడి ప్రశ్నిస్తున్నాడని దాని ద్వారా ప్రజల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకనే హరీషన్నను రాజకీయంగా ఎదుర్కోలేక దురుద్దేశ పూర్వకంగానే ఈనోటీసులు ఇస్తూ కక్షసాధింపు చర్యలు చేస్తున్నారు ఇప్పుడు మున్సిపాలిటీ ఎలక్షన్లు వస్తున్న తరుణంలోప్రజలను ఏదో రకంగా తప్పుదోవ పట్టియడం కోసమే ఈ నోటీసులు అంటూ ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక హరీషన్న పై బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారు ప్రజలపక్షాన నిలబడి కొట్లాడే హరీషన్నలాంటి నాయకుడి పై అబండాలు వేయడం వల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వమే అప్రతిష్ట పాలవుతుంది తప్ప హరీషన్నకు జరిగే నష్టం ఏమీ లేదు అని మొర్రిరాజుయాదవ్ అన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకొని ప్రజలకిచ్చిన హామీలపైన మరియు 6గ్యారటీలమీదదృష్టి పెట్టి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడాలని తెలియజేశారు మల్లంపల్లి మండల్ యూత్ అధ్యక్షుడు మొర్రిరాజుయాదవ్ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఇస్తానన్న 6 గ్యారంటీలకు అమలు చేయాలని ఈప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నందుకే హరీషన్నకు ఈ నోటీసులు ఇవ్వడం జరుగుతుంది

ఈ ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చిన ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఆరోజు తెలంగాణ ఉద్యమం నుండి ఈరోజు వరకు ప్రజలపక్షాన నిలబడి కొట్లాడుతున్నమహా నాయకుడు హరీషన్న ఈరాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు మరియు రాష్ట్రప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజలపక్షాననిలబడి ప్రశ్నిస్తున్నాడని దాని ద్వారా ప్రజల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకనే హరీషన్నను రాజకీయంగా ఎదుర్కోలేక దురుద్దేశ పూర్వకంగానే ఈనోటీసులు ఇస్తూ కక్షసాధింపు చర్యలు చేస్తున్నారు ఇప్పుడు మున్సిపాలిటీ ఎలక్షన్లు వస్తున్న తరుణంలోప్రజలను ఏదో రకంగా తప్పుదోవ పట్టియడం కోసమే ఈ నోటీసులు అంటూ ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక హరీషన్న పై బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారు ప్రజలపక్షాన నిలబడి కొట్లాడే హరీషన్నలాంటి నాయకుడి పై అబండాలు వేయడం వల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వమే అప్రతిష్ట పాలవుతుంది తప్ప హరీషన్నకు జరిగే నష్టం ఏమీ లేదు అని మొర్రిరాజుయాదవ్ అన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకొని ప్రజలకిచ్చిన హామీలపైన మరియు 6గ్యారటీలమీదదృష్టి పెట్టి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడాలని తెలియజేశారు

# ప్రజలకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగ్గా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- హసన్ పర్తిలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- శంకుస్థాపన చేసిన ఎంపీ కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి, జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య). అభివృద్ధి లక్ష్యంగా బుధవారం 66వ డివిజన్ గాంధీ విగ్రహం సమీపంలో రూ.1 కోటి 20 లక్షల నిధులతో సీసీ రోడ్ , డ్రైనేజ్ నిర్మాణ పనులకు, విజయ గార్డెన్స్ సమీపంలో రూ. 14 లక్షల వ్యయంతో పైప్‌లైన్ పనులకు, హసన్పర్తి పెద్ద చెరువు వద్ద రూ. 4.99 లక్షల నిధులతో ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజులు కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి తమ జీవిత లక్ష్యమని, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పాలన అందించడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, ఆరోగ్యం, క్రీడా వసతులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి డివిజన్‌లో సమానంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి పైప్?లైన్ పనులు, ఓపెన్ జిమ్‌లు వంటి ప్రజాపయోగ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రధానమని, నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లు, అధికారులు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించవద్దని, వాస్తవాలు, పనులే తన పాలనకు నిదర్శనమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పాలన అందిస్తున్నామని చెప్పారు.ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, ఎల్ ఐ సి వెంకన్న, ఆరెల్లి వెంకటస్వామి, బస్కూరి శ్రీనివాస్, పుల్ల రవీందర్జ, జన్ను రవీందర్, తాళ్ళ మధు, పెద్దమ్మ నరసింహారావు, గారిగా రాజు, రమంచ ఐలయ్య, జన్ను అశోక్, పల్లెపు అనూష, వల్లల గంగన్న, జన్ను రమేష్, వేల్పుల సంపత్, బిగుళ్ల సురేష్, పర్ష సతీష్ ప్రజా ప్రతినిధులు, డివిజన్, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్



నల్లబెల్లి , జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య, మండల కేంద్రంలోని నందిగామ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ భూక్య భాస్కర్ ప్రారంభించారు. ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భాస్కర్ అన్నారు . పనులను జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిపల్లి శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి



శాయంపేట, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య : పర్యవేక్షణ లో భాగంగా బుధవారం మండలంలోని మంధారి పేట ప్రాథమిక పాఠశాల ను నోడల్ ఆఫీసర్ ఎల్ నరేంద్రనాయక్ సభ్యులు బి శివప్రసాద్, చిహెచ్ శ్రీనివాస్ లతో కలిసి పర్యవేక్షించారు. పాఠశాల ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆర్ సుధాకర్ మరియు ఉపాధ్యాయులు జి రోహిణి లతో సమావేశమై విద్యా విషయానికి సంబంధించిన పలు రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కి వారు చేస్తున్న కృషిని ప్రశాంశిస్తూ మరింతగా మెరుగు పడేందుకు తగు సూచనలు చేసారు. పిల్లల కనీస సామర్థ్యాలు పెంపొందించాలని, టీచర్ హ్యాండ్ బుక్, టెక్స్ట్ బుక్, వర్క్ బుక్ మధ్య అలైన్మెంట్ ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల విద్యా శాఖాధికారి జి బిక్షపతి పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ



తరిగొప్పుల జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య : ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ బడులు ముద్దు అని బొత్తల పర్రే సర్పంచ్ భూక్యా రవి అన్నారు బుధవారం రోజున అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల తరహాలోనే అంగన్వాడి విద్యను అభ్యసించే పిల్లలందరికీ దుస్తులు అందించడం ద్వారా పిల్లలలో చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో పాటు ధనికా పేద అనే తేడాలు లేకుండా అందరూ ఒకటే అనే భావన కలుగుతుందన్నారు ఒకే దుస్తులతో రావడం వల్ల పిల్లలు సమానత్వం పెరుగుతోందని దీనితో పాటుగా తల్లిదండ్రులకు కొద్దిగా ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని దీని ద్వారా ప్రైవేట్ పాఠశాల కంటే అంగన్వాడికి వచ్చే పిల్లల సంఖ్య పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ కార్యదర్శి మాధవి ఉప సర్పంచ్ రవి వార్డు సభ్యులు తిరుపతి అంగన్వాడి టీచర్ . పిల్లలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్

## - బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
## - మాజి శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి




నర్సంపేట జనవరి 21 సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ బిఆరచవతీతీచస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేత్కర్ సెంటర్ లో ప్రజా నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ , రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయింది.ఆనాడు ఇచ్చినా 6 గ్యారెంటీలని 420 హామీలతో ప్రజలను మోసం చేసి గెలిచిన ఎమ్మెల్యే , ముఖ్యమంత్రి నెరవేర్చకుండా తప్పించుకు తిరుగుతున్నారు.మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నా నేపథ్యంలో ప్రజలు నిలదీస్తారనే భయంతో పునాదిరాళ్ల పేరు మీద వందల చోట్ల గుర్తింపు లేనటువంటి పనులు శిలాఫలకాల వేస్తున్నారు అవన్నీ కూడా నయా మోసం, నయాదగా రెండేళ్ల కిందట కాంగ్రెస్ పార్టీ మార్పు అని చెప్పి నినాదం ఇచ్చి ప్రజలను మోసం చేసింది.మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే మోసానికి కాంగ్రెస్ పార్టీ ఒడిగడుతుంది .ఈ నిధులన్నీ నేను శాసనసభ్యుడిగ కెసిఆర్ నాయకత్వంలో నర్సంపేట అభివృద్ధి కోసం ప్రతి ఇంచు సిసి రోడ్డు గ్యాపు లేకుండా నిధులు తీసుకురావడం జరిగింది.ఆనాడు మిషన్ భగీరథ పైప్లైన్ మంచినీటి సరఫరా కోసం పైపులను తవ్వకాలు, ఇంటర్నెట్ కొరకు పైపు, నేచురల్ గ్యాస్ మూడు పైపులైన్లు వేసి పనులు ప్రారంభించలనుకున్నాం,ఇంతలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. బీఆర్ఎస్ , ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత ఆ పనులను కొనసాగించకుండా ఎమ్మెల్యే దొంతి మాధ రెడ్డి నిధులను ఆపి పక్కకు పెట్టిండు.నేను తీసుకువచ్చిన నిధులను కొత్త కాగితం పెట్టి ఆయనే తీసుకొచ్చిన అని శంకుస్థాపన చేస్తున్నాడు.రెండేళ్ల నుంచి అభివృద్ధి కుంటుపడింది నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్నీ ఒప్పించి పాకాల ఆడిటోరియం ఏసీ ఫంక్షన్ హాల్ ఏడు కోట్ల రూపాయలు తో తీసుకువచ్చి పని పూర్తి చేసి నర్సంపేట ప్రజలకు పెళ్లిళ్లకు అన్ని రకాల ఫంక్షన్లకు అన్ని రకాలుగా ఉపయోగపడే అవకాశాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రజలకు రాకుండా అడ్డుకుంటున్నారు దాన్ని పూర్తికానివ్వడం లేదు.ఎన్నిసార్లు నిరసన వ్యక్తం చేసిన నోరు విప్పి మాట్లాడడం లేదు ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కూడా ఎక్కడికక్కడ ఆగిపోయింది. నర్సంపేట లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆపింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుల సంఘాల సంబంధించి ఆనాడు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసి ఆ జీవో చెల్లదు అని చెప్పారు.డిసెంబర్ 30వ తేదీన మున్సిపాలిటీకి బిఆరచవతీతీచ రిలీజ్ కేటాయిస్తూ ఆ జీవోను పొడిగించింది.దీనిపై ఇటీవల నేను ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు రెచ్చగొట్టే మాటలు, చిల్లర మాటలు మాట్లాడుతూ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు.రెచ్చగొట్టే మాటలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడిస్తున్నారు. జరుగుతున్న పనుల గురించి ఏమాత్రం మాట్లాడకుండా కొత్త డ్రామా కు తెరలేపుతున్నాడు.36 కుల సంఘ సంబంధించిన భవనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి, కొన్ని పూర్తయినయ్, కొన్ని టెండర్ల దశలో ఉన్నాయి, వీటి మీద సమీక్ష లేదు సమావేశం లేదు,కేవలం దుష్ప్రచారం చేసి పబ్బం గడుపుకునే స్థితిలో ఉన్నారు ఆనాడు మహిళలకు 2500 అని చెప్పి హామీ ఇచ్చారు 25 నెలల పేరు మీద మహిళలకు 62,500 బాకీ ఉన్నారు.రేపు ఎన్నికలు నిలబడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి అక్కకు చెల్లెకు 62,000 500 రూపాయలు ఖాతాలో వేసినాకనే ప్రతి మహిళను ఓటు అడగాలి రైతులను మోసం చేశారు, విద్యార్థులకు స్కూటీని ఇస్తామని మోసం చేశారు, పెళ్లిలైన అక్క చెల్లెలను తులం బంగారం అని చెప్పి మోసం చేశారు సిగ్గులేకుండా మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కొరకు కొత్త గ్రామ తెరలేపింది.రూల్ ప్రకారం దరఖాస్తు చాలాన్ నిన్ననే సబ్మిట్ చేసాం.పోలీస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు నిరసన ర్యాలీ విజయవంతం అయితే మున్సిపాలిటీ ఎన్నికల మీద ప్రభావం పడతదని చెప్పి వారి పట్ల ఉన్న వ్యతిరేకత బయటికి వస్తాదని చెప్పి నిరసన ర్యాలీకి మేము అనుమతి ఇవ్వమని చెప్పారు.ఒకవేళ మీరు నిరసన చేస్తే కేసులు పెడతాం అని తప్పుడు మాటలు మాట్లాడినారు.చట్టంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయి, బిఆరచవతీతీచస్ పార్టీ నక్సలైట్ల పార్టీ కాదు, నిషేధిత పార్టీ కాదు పార్టీ ప్రాణాలను అడ్డంపెట్టి తెలంగాణ తెచ్చిన పార్టీ, స్వరాష్ట్ర తెలంగాణ కొరకు కొట్లాడిన పార్టీ ఎవరైతే దొంగలు గా తప్పించుకుని తిరుగుతున్నారో వారికి ప్రజలు అవకాశం కల్పించారు. నిరసన ర్యాలీ నీ అడ్డుకునే ప్రయత్నం చేశారు వీటన్నిటికీ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్తారు,మార్పు నినాదాన్ని ప్రజలు మళ్ళీ ఎత్తుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు భరించలేనీ అరాషకాలను, అక్రమ దందాలను చేస్తున్నారు.నర్సంపేటలో కాంగ్రెస్ వస్తే వ్యాపారాలు నడవవు, ప్రశాంతత వాతావరణము ఉండదు వార్డుకు ఒక రౌడీ తయారవుతాడు రౌడీ షీటర్లు పెరిగిపోతారు రౌడీయిజం పెరుగుతాది.ప్రజలు ఆలోచిస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి సరైన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, పట్టణ ప్రధాన కార్యదర్శి, బిఆర్టీయు జిల్లా అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిటీ బాధ్యులు,అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు, అన్ని వార్డుల అధ్యక్షులు , వార్డు ఇన్చార్జి లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవాదళ్ అధ్యక్షులు ఆగ్రంపాడులో ప్రత్యేక పూజలు

## - పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూరు జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండల్ ఆగ్రంపాడు గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ కుటుంబ సమేతంగా సారలమ్మ ల ను దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, అమ్మవార్ల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆ దేవుళ్లను మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడున్న పూజారుల దీవెనలను కూడా పొందినట్లు ఆకాంక్షించారు.



# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని నిర్వహించిన ఎస్సై



శాయంపేట, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సును ఎస్సై జక్కుల పరమేశ్వర్ బుధవారం ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని, వాహనదారులు మోటార్ సైకిల్ పై ట్రిపుల్ రైడింగ్ గాని, అతివేగంగా వాహనాలను నడపడం గాని చేయవద్దన్నారు. కారులో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్టు ధరించకుండా వెళ్ళవద్దని, ఎలాంటి జాగ్రత్తలు లేకుండా ప్రయాణించినప్పుడు వాటిపల్ల కలిగే నష్టాల గురించి ఆలోచించాలని సూచించారు. వాహనదారులు ప్రయాణాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే ఎంతో నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. కోరి ప్రమాదాలను కొని తెచ్చుకొని తమపై ఆధారపడిన వారిని అన్యాయం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# పాము కాటుతో ప్రాణాపాయ స్థితిలో చేరిన రోగిని కాపాడిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు

MEDICOVER
HOSPITALS
WARANGAL

వరంగల్, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య, మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో పాము కాటు కారణంగా అత్యంత ప్రాణాపాయ స్థితిలో చేరిన ఒక రోగిని వైద్యులు సకాలంలో చికిత్స అందించి విజయవంతంగా కోలుకునేలా చేశారు. కుడి పాదానికి పాము కాటు వేయడంతో రోగి తీవ్రమైన నొప్పి, వాపు, హీమోటాక్సిక్ ఎన్వెనోమేషన్ లక్షణాలతో పాటు కుడి కాళ్లలో సెల్యూలైటిస్ సమస్యతో ఆసుపత్రికి చేరుకున్నారు. పరిస్థితి మరింత తీవ్రమవుతు పేషెంట్‌కు మూత్రం రక్తంగా మారడంతో పాటు కిడ్నీలు, లివర్‌పై తీవ్ర ప్రభావం పడినట్లు వైద్య పరీక్షల్లో వెల్లడైంది.రోగి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆయనను సమగ్రంగా పరిశీలించి సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. సునీత లకావత్ పర్యవేక్షణలో అత్యవసర చికిత్స ప్రారంభించారు.వైద్య బృందం తక్షణమే యాంటీ-స్నేక్ వెనమ్ చికిత్స అందించడంతో పాటు శిరోజన్య ద్రవాలు, యాంటీబయోటిక్స్, అవయవాలను రక్షించే సహాయక చికిత్సలు అందించారు. కిడ్నీ మరియు లివర్ ఫంక్షన్లను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, అవసరమైన అన్ని అధునాతన సదుపాయాలతో చికిత్స కొనసాగించారు.మెడికవర్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అన్ని అత్యాధునిక వైద్య సౌకర్యాలు, బహుశాఖల నిపుణుల సమిష్టి సమన్వయంతో చేసిన చికిత్స వల్ల రోగి చికిత్సకు మంచి స్పందన చూపించారు. ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడటంతో రోగిని డిశ్చార్జ్ చేశారు. పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్య చికిత్స పొందడం ఎంత కీలకమో మరోసారి స్పష్టం చేశారు. అలాగే వరంగల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మెడికవర్ హాస్పిటల్ అందిస్తున్న సకాలిక, నిపుణుల ఆధారిత, ప్రాణాలను కాపాడే అత్యవసర వైద్య సేవలకు ఇది మరో బలమైన నిదర్శనంగా నిలుస్తోంది.